

19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం విజయనగరం

సోమవారం 08-12-2025 పేజీలు : 15


## అప్పన్న సన్నిధిలో విరాట్ కోహ్లి..



➤ ఘనంగా స్వాగతం పలికిన ఆలయ అధికారులు



6 లో

## నేడు మేరీమాత ఉత్సవం





6 లో

- బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన సీపీ
- భారీగా తరలి రానున్న భక్తజనం
- అర్ధరాత్రి నుంచే భక్తుల రాక
- 600 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు
- ట్రాఫిక్ నిబంధనలు..!
- నిర్ణీత ప్రదేశాలలో పార్కింగ్ ఏర్పాటు

## ఆనందపురంలో బెల్ట్ కిక్కు...!!

2వ పేజీలో



- ఆనందపురంలో రెచ్చిపోతున్న బెల్ట్ షాపుల మాఫియా..!
- విచ్చలవిడిగా మద్యం అమ్మకాల జోరు
- ఎక్కడికక్కడ పేకాట స్థావరాలు
- పట్టించుకోని స్థానిక పోలీసులు
- నేరస్తుల బెల్ట్ తీస్తున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు ?వరుసగా ఆకస్మిక తనిఖీలు
- బేజారవుతున్న నేరస్తులు
- అసాంఘిక శక్తులపై టాస్కోర్స్ పంజా
- నిఘా ను పూర్తిగా గాలికి వదిలేసిన అనందపురం పోలీసులు..!





## పద్మనాభం లో రైతుల భూములకు మోక్షం ఎప్పుడు?



- కోర్టు కేసులతో సతమతమవుతున్న మూడు గ్రామాల ప్రజలు
- ఆస్తులు ఉన్నా అభివృద్ధికి ఆమడ దూరంలో మూడు గ్రామాలు
- గ్రేటర్ లో మండలం విలీనం ప్రక్రియ మొదలయ్యేలోగా అయినా సమస్యకు పరిష్కారం?
- ఎమ్మెల్యే గంటా పైనే మూడు గ్రామాల ప్రజల ఆశలు

2వ పేజీలో

## అక్రమ నిర్మాణాలపై కమిషనర్ ఉక్కుపాదం





6వ పేజీలో

# అనందపురం లో బెల్ట్ కిక్కు..!!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

ఆనందపురం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిపోయింది.ఇక్కడ జరగని నేరం అంటూ లేదు.నేరస్తులు బహిరంగంగా రెచ్చిపోతూ వరుస నేరాలకు పాల్పడుతున్నారు.ఇది చాలదు అన్నట్లు మరోపక్క జూదరులు రెచ్చిపోతున్నారు.వీరికి బెల్ట్ షాపుల మాఫియా కూడా తోడు కావడంతో ఆనందపురంలో నేరాల సంఖ్య గణనీయంగా పెరుగుతూ వస్తుంది.స్థానిక పోలీసులు నేరాల నియంత్రణకు సరైన చర్యలు చేపట్టకపోవడం వల్ల పాత నేరస్తులు కూడా రెచ్చిపోతున్నట్లు తెలుస్తోంది.దీనికి తోడు స్థానిక పోలీసుల పనితీరు పై నిత్యం ఆరోపణలు కు వేదికైంది.ఇక్కడ ఏం జరిగినా పోలీసులకు తెలియకుండా ఉండదు అనేది తెలుస్తుంది.అందుకే చాలా విషయాలు గుట్టు చప్పుడుగా కొనసాగుతున్నట్లు సమాచారం.స్థానిక పోలీసులకు ముడుపులు అందు తుండడం తో వల్లే ఏ విషయాన్నీ కూడా వారు సరిగా పట్టించుకోవడంలేదని వారిపై ఇప్పుడు వి వ ు ం ే ృ ల ు వెల్లువెత్తుతున్నాయి.అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు మాత్రం ఎవరిని క్షమించడం లేదు. నేరస్తులను జల్లెడ పడుతున్నారు. ఎక్కడ ఉన్న సరే వదలడం లేదు.ఇటీవలే టాస్క్ ఫోర్స్ ను సీపీ శంఖబ్రతబాగ్చి పూర్తిగా ప్రక్షాళన చేశారు.దీనితో ఆ సాంఘిక శక్తుల పై ఉక్కుపాదం మోపుతూ ఎ ే ా డ ే ల ్ ఎక్కిస్తున్నారు.నేరస్తులు,కెట్టుగాళ్ళు,ఆ సాంఘిక శక్తులు ఎక్కడ నక్కిన సరే వారిని పట్టుకుని కటకటాల వెనక్కి పంపిస్తున్నారు.ఇప్పుడు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆనందపురములో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించారు. తమకు అందుతున్న పక్కా సమాచారంతో అక్కడ ఆకస్మిక తనిఖీలు చేపడుతూ నేరస్తులకు చుక్కలు చూపెడుతున్నారు.స్థానిక పోలీసులకు కూడా సమాచారం లేకుండా ఆకస్మిక తనిఖీలు చేపట్టి నేరస్తుల నడ్డి విరుస్తున్నారు.టాస్క్ ఫోర్స్ పోలీసులు రంగంలో దిగడంతో నేరస్తులు బేజారవుతున్నారు.ఇక్కడ ఏవైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు పోలీసులు రైడ్ చేస్తున్నారనే విషయం వాళ్లకు ముందే తెలిసిపోతుంది.స్థానిక పోలీసుల వీరికి ఆ సమాచారాన్ని చేర్వేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.కొందరు పోలీసులకు నెల మామూళ్లు వస్తున్నాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి!!ఎక్కువగా పేకాట స్థావరాల నిర్వాహకుల వద్ద నుంచి అలాగే బెల్టు షాపుల నిర్వాహకుల నుంచి స్థానిక పోలీసులు అడ్డగోలుగా మామూళ్లు తీసుకుంటున్నట్లు బహిరంగంగా స్థానికులు ఆరోపిస్తున్నారు.అందుకే ఇక్కడ ఏమి జరిగినా పోలీసులు పెద్దగా పట్టించుకోవడంలేదనే విమర్శలు వస్తున్నాయి.దేశవ్యాప్తంగా సంచలనం రేపిన గోమాంసం నిల్వ కేసు విషయంలో కూడా ఆనందపురం పోలీసులు సరైన విచారణ చేపట్టకుండా చూసి చూడనట్లు వదిలేయడం వల్ల ఈ కేసు ఏ స్థాయికి వెళ్ళిందో అందరికీ తెలిసిందే.స్వయంగా ఈ కేసులో డీసీపీ రంగంలోకి దిగి సమగ్ర దర్యాప్తు ప్రారంభించారు.దీనితో ప్రధాన ముద్దాయి కస్టడీ కి తీసుకొని వచ్చి అనేక విషయాలు బయట పెట్టినట్లు తెలుస్తోంది. ఈ అక్రమ గో మాంసం విషయంలో పోలీసులు ముందే అప్రమత్తమై అక్కడ కోల్డ్ స్టోరేజ్ పై దాడులు చేస్తే అసలు విషయం బయటపడి ఉండేది.పూర్తిగా స్టేషన్ అధికారి నిఘా లోపం తేటతెల్లం అవ్వడంతో బయటకు రాకుండా వీరి కళ్ళ ముందే కంటేనేర్ల నుండి దర్జాగా టన్నుల కొలది పోర్టు నుండి విదేశాలకు చేరినట్లు గట్టి విమర్శలు వచ్చిపడ్డాయి.సమాచారం ముందే పోలీసుల వద్ద ఉన్నప్పటికీ ఎటువంటి తీసుకోకుండా అశ్రద్ధ చేయడం వల్ల పరోక్షంగా ఆ నిర్వాహకులకు పోలీసులు సహకరించారని పెద్ద ఎత్తున ఆరోపణలు కూడా వస్తున్నాయి.ప్రస్తుతం ఈ కేసు ను సిట్ విచారిస్తుంది.





## టాస్క్ ఫోర్స్..ఫోకస్

అలాగే స్థానిక పోలీసులు కూడా విచారణ సాగిస్తున్నారు.ఇదిలా ఉండగా అనందపురం లో ఇటీవల కాలంలో బెల్ట్ షాపు మాఫియా మరింత రెచ్చిపోతుంది.ఈ మాఫియా ఒక సిండికేట్ గా ఏర్పడి అన్ని ప్రాంతాలలో ఒకే ధరలకు మద్యాన్ని విక్రయిస్తూ వస్తున్నారు. ఎక్కడకక్కడ విచ్చలవిడిగా బెల్ట్ షాపుల ద్వారా అక్రమ మద్యం ఏరులై పారుతుంది.ఆనందపురం పోలీసులు నిఘా పూర్తిగా గాలికి వదిలేయడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. స్టేషన్ పరిధిలో ఆసాంఘిక శక్తులను గుర్తించకపోవడం లో స్థానిక పోలీసులు ఘోరంగా విఫలమయ్యారంటూ పలువురు చెబుతున్నారు. టాస్క్ ఫోర్స్ రోజుకొక రైడ్ తో వెలుగు చూస్తున్న ఆ సాంఘిక కార్యకలాపాలతో ఈ ప్రాంతంలో జరుగుతున్న నేరాలు బయటపడుతున్నాయి. తాజాగా టాస్కోర్స్ వరుస దాడుల్లో వందల సంఖ్యలో మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. పోలీసు స్టేషన్ పరిధిలో బెల్ట్ అక్రమ దందా జరుగుతున్న స్థానిక పోలీసులు పట్టించుకోవడం పట్ల సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. ఒకపక్క బెల్ట్ తాండవం చేస్తుంటే మరోపక్క విచ్చలవిడిగా జూదం కొనసాగుతుంది. అది కూడా ఇటీవల కాలంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు అనేకమందని పట్టుకుని భారీగా నగదు సీజ్ చేయడం కూడా జరిగింది.అసలు అనందపురం లో పోలీస్ స్టేషన్లో సిబ్బంది కొరత కూడా లేదని తెలుస్తుంది. అయినప్పటికీ స్పెషల్ వింగ్ పోలీసులు పెట్టిన నిఘా..లోకల్ పోలీసులు నిఘా లేకపోవడంతో టాస్క్ ఫోర్స్ దాడులు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.తాజాగా గో మాంసం కేసులో నెలలు గడిచిపోతున్న ఇప్పటి వరకు అరెస్టులు లేవనే విమర్శలు వస్తున్నాయి.యూపీ,హైదరాబాద్ వెళ్లిన కీలక నేరస్తులు నేటి వరకు పోలీసులకు దొరకకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ప్రస్తుతం అధికారుల పనితీరు పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.తాజాగా ఆదివారం పట్టపగలు అనందపురం మండలం బంటుపల్లి కల్లాలులో పేకాట రాయళ్ల పై టాస్క్ ఫోర్స్ పంజా విసిరింది.పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేశారువీరి నుండి 25,100 రూపాయలు రికవరీ చేసి, అనందపురం పోలీసులకు అప్పగించారు.నగర పోలీసు కమిషనర్ అనందపురం పోలీసు స్టేషన్లను ప్రక్షాళన చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# పద్మనాభం లో రైతుల భూములకు మోక్షం ఎప్పుడు?

**పద్మనాభం, డిసెంబర్ 07, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో పద్మనాభం, క ృషా?పురం, బి ఆర్ తాళ్లవలస పంచాయతీల రైతులు వివిధ రకాల సమస్యలతో ఆస్తులు ఉన్నా పూర్తిగా అనుభవించలేని పరిస్థితిలో బ్రతుకుతున్నారు. సుమారు 100 సంవత్సరాల నుండి ఈ మూడు పంచాయతీల రైతులు అదే భూములలో బ్రతుకుతున్నప్పటికీ వాళ్లకి పూర్తి హక్కు కలగటం లేదు. మరీ ముఖ్యంగా ప్రభుత్వ పలాలను అందుకోవటం లో కూడా ఆలసత్వం జరుగుతుంది. మిగిలిన పంచాయతీలతో పోలిస్తే ఈ పంచాయతీలలో ప్రభుత్వం ఇస్తున్న పెట్టుబడి సహాయం, సబ్సిడీలు వంటి ప్రభుత్వ ఫలాలు అందటటంలో తీవ్ర జాప్యం జరుగుతుంది.

### కోర్టు కేసులతో సతమతమవుతున్న మూడు గ్రామాల ప్రజలు

పద్మనాభం మండలంలో పద్మనాభం, కృషాపురం, బి ఆర్ తాళ్లవలస గ్రామాల ప్రజలకు సంబంధించిన భూములు విషయంలో కోర్టు కేసులతో సతమతమవుతున్నారు. పద్మనాభం, క ృషా?పురం రైతులుకు ఉన్న భూములు తల్లిదండ్రులు, తాత, ముత్తాతల నుండి వాళ్ళ యొక్క భూములను సాగు చేసుకుంటున్నామని, దేవస్థానం అధికారులకు సరియైన అవగాహన లేకపోవడం వలనే మా భూములకు ఇటువంటి సమస్యలు ఎదుర్కొనే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పద్మనాభం, క ృషా?పురం రెండు గ్రామాలలో కలిపి సుమారు 80 ఎకరాల వరకు మాత్రమే దేవస్థానం భూమి ఉండేదని, అలాంటిది రెండు గ్రామాలకు సంబంధించిన మొత్తం భూమిని దేవస్థానం భూమిగా చిత్రీకరిస్తున్నారని రైతులు ఆందోళన ఎదుర్కొనే పరిస్థితి రెండు గ్రామాలలో నెలకొంది. సుమారు 100 సంవత్సరాల మా సాగులో ఉన్న భూములకు దేవస్థానం అధికారులు శిస్తులు కట్టమని నోటీసులు పంపడం వలన మాత్రమే రైతులు కోర్టుని ఆశ్రయించే పరిస్థితి ఏర్పడినట్లు చర్చించుకుంటున్నారు. మరీ ముఖ్యంగా కొంతమంది ఆలోచనతో మాత్రమే ఈ రెండు గ్రామాల భూములకు సంబంధించిన సమస్యను కోర్టు పరిధిలోకి తీసుకెళ్లడం జరిగిందని, వాళ్లు తీసుకున్న నిర?యం వలన, గ్రామంలో ఉన్న మొత్తం రైతులందరూ ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తుంది. ఏది ఏమైనాప్పటికీ ఈ కోర్టు సమస్య నుండి బయటపడే మార్గం లేక రైతులలో లబో దిబో అనే పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉండగా మరొకవైపు మండలంలో బి ఆర్ తాళ్లవలస పంచాయతీ పరిస్థితి మరొకలా ఉంది. వీళ్ళ గ్రామానికి సంబంధించిన సుమారు 400 ఎకరాల భూమి రుద్రాభట్ల బ్రాహ్మిన్స్ అనేవాళ్ళకి సంబంధించిన భూమి అని వాళ్ళు హైకోర్టుని 2017 వ సంవత్సరంలో ఆశ్రయించటం వలన, మొత్తం గ్రామానికి సంబంధించిన సుమారు 1100 ఎకరాల భూమిపై హైకోర్టు స్టే విధించడం జరిగినట్లు రైతులు తెలిపారు. 400 ఎకరాల సమస్య వలన మొత్తం గ్రామానికి సంబంధించిన రైతులందరూ ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఈ మూడు గ్రామాలు కోర్టు పరిధిలో ఉన్న ఈ భూముల సమస్యపై తమకు న్యాయం జరుగుతుందో, లేదో అనే బాధతో తీవ్ర దుఃఖంతో బ్రతుకుతున్నారు.

### ఆస్తులు ఉన్నా అభివ ృద్ధికి ఆమడ దూరంలో మూడు గ్రామాలు

మూడు గ్రామాల రైతులకు వాళ్ళ యొక్క కష్టంతో సంపాదించుకున్న ఎంతోకొంత ఆస్తులు ఉన్నప్పటికీ వాళ్ల పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మాత్రమే మిగిలిపోయింది. కొంతమంది మధ్య తరగతి రైతులు ఉన్న ఆస్తులను తనకా పెట్టి అయినా, లేదంటే విక్రయించి అయినా పిల్లల భవిష్యత్తు అవసరాల నిమిత్తం ఉపయోగిద్దాం అంటే సరైన పత్రాలు లేక అటు బ్యాంకులకు వెళ్లి రుణాలు పొందలేక, మరొకవైపు అధిక ధరకు విక్రయించలేక ఈ మూడు గ్రామాలలో రైతులు దారుణమైన పరిస్థితులను చవిచూస్తున్నారు. ఈ మూడు గ్రామాలలో ఉన్న రైతులు పిల్లలకు మంచి భవిష్యత్తును అందించలేకపోవడంచేత, ఆయా గ్రామాలలో ఉన్న కుటుంబాలు అభివ ృద్ధి చెందడంలో, మిగిలిన గ్రామాలతో పోల్చుకుంటే చాలా వెనకబడి ఉన్నాయి. మరీ ముఖ్యంగా ఈ మూడు గ్రామాలలో ఎవరైనా భూములు లేని కొంతమంది ప్రజలు, కొంతమంది రైతుల దగ్గర కౌలు నిమిత్తం భూములు తీసుకున్నప్పుడు వాళ్ల పరిస్థితి అయితే మరి దయనీయకర స్థితిలో ఉంది. కౌలుకు చేద్దామంటే కనీసం ప్రభుత్వం నుండి కౌలు కార్డు వచ్చే పరిస్థితి కూడా లేక, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### గ్రేటర్ లో మండలం విలీనం ప్రక్రియ మొదలయ్యేలోగా అయినా సమస్యకు పరిష్కారం

గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ లో పద్మనాభం మండలంలో ఉన్న గ్రామాలన్నీ కూడా విలీనం అయ్యే అవకాశం ఉన్నట్లు చర్చలు జరుగుతున్నాయి. కనీసం ఈ విలీనం ప్రక్రియ పూర్తయ్యేలోగైన కోర్టు పరిధిలో ఉన్న ఈ మూడు గ్రామాల భూమి సమస్యకు పరిష్కారం దొరుకుతుందేమోనని రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారు. ఎన్నో సంవత్స రాల నుండి తమకు ఆస్తులు ఉన్న ఎందుకు ఉపయోగపడే పరిస్థితి లేకపోవడంతో, కనీసం ఈ విలీనం ప్రక్రియలో భాగంగా అయినా తమ సమస్యకు పరిష్కారం దొరకాలని మూడు గ్రామాల రైతులు ఆశిస్తున్నారు. కనీసం గ్రేటర్ లో విలీనం అయితే మిగిలిన పంచాయతీలు మాదిరిగానే ఈ మూడు పంచాయతీలకు కూడా భూముల రేట్లు పెరుగుతాయని, తద్వారా పిల్లల భవిష్యత్తుకు మంచి మార్గం చూపించగలుగుతామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### ఎమ్మెల్యే గంటా పైనే మూడు గ్రామాల ప్రజల ఆశలు

మండలంలో ఉన్న ఈ మూడు గ్రామాల సమస్యను కొద్ది రోజుల క్రితం భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు లేవనెత్తడంతో, తద్వారా అయినా రాబోయే రోజులలో కోర్టు పరిధిలో ఉన్న తమ భూములకు సంబంధించిన సమస్యకు పరిష్కారం దొరుకుతుందేమోనని రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారు. మరీ ముఖ్యంగా ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయం కింద అన్నదాత సుఖీభవ అనే కార్యక్రమం ద్వారా మేలు చేయాలని తలపెట్టిన ఈ సహాయాన్ని మూడు గ్రామాల ప్రజలకు గంటా చొరవతో రైతులందరికీ న్యాయం జరిగింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం అందించిన అన్నదాత సుఖీభవ సహాయం మాత్రమే రైతులుకు అందుతుందని, కేంద్ర ప్రభుత్వం పెట్టుబడి సహాయం కింద రైతులుకి అందిస్తున్న పీఎం కిసాన్ సహాయం ఈ మూడు గ్రామాల ప్రజలకు అందని ద్రాక్ష వలె ఉండిపోయింది. రాబోయే రోజులలో అయినా ఈ మూడు గ్రామాల ప్రజలకు భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ప్రభుత్వంతో మాట్లాడి, ఎండోమెంట్ కు,ఈ గ్రామాల రైతులకు మధ్య కోర్టులో ఉన్న ఈ సమస్య నుండి పరిష్కారం అందేలా చేస్తారేమోనని ఈ మూడు గ్రామాల రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారు.

# మానవతా విలువలు అవసరం



**విశాఖఎడ్యుకేషన్, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరికి మానవతా విలువలు అవసమని అక్షయ పాత్రా ఆర్గనైజేషన్ జీతా మిత్ర దాష్ అన్నారు. ఎన్ఎస్ఎస్ బుషికొండ లో ఎంపీపీ స్కూల్ ఆవరణలో గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ, పీజీ ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు కార్యక్రమంలో అయన చీఫ్ గెస్ట్ గా హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థుల కి క్రమశిక్షణ అవసరమని, టీచర్స్, తల్లి దండ్రులకు గౌరవం గా చూడాలన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు గ్రామంలో సర్వే నిర్వహించడం పట్టల అభినందించారు. ఈ ప్రత్యేక సేవా శిభిరంలో గాయత్రి విద్యాపరిషత్ డిగ్రీ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ లక్ష్మినారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**టిడిపి నాయకులు కాకి రాజు ఆధ్వర్యంలో...**



**ఆరిలోవ, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 11వ వార్డు ముస్తఫా కాలనీ, ప్రశాంత్ నగర్ వద్ద విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష? బాబు సౌరద్యంలో 11వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు కాకి గంగ రాజు వైద్యం నారాయణో హరి నినాదంతో పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో "ఉచిత వైద్య శిబిరం"ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో 283మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మెడికల్ క్యాంపు ముస్తఫా కాలనీలో పెట్టినందుకు ముస్లిం మత పెద్దలు కేటరింగ్ రాజు ని అభినందించారు. ఈ ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఒమ్మి సన్యాసి రావు హాజరయ్యారు. ఆయనతోపాటు 11 వార్డ్ అధ్యక్షులు ముగడ రాజారావు,వార్డ్ ఇంచార్జ్ రాగతి అచ్యుత్ రావు, ఒమ్మి అప్పలరాజు గాడి సత్యం,జనసేన పార్టీ అధ్యక్షులు సారిపల్లి రాము, రామదుగు విక్రమ్, టిడిపి వార్డు కార్యదర్శి పేపర్ నాయుడు, సీనియర్ నాయకులు మూది అప్పారావు,ఎస్.కె. కలిశా, లింగం సత్యనారాయణ, పచ్చిపాల శ్రీను, కొల్లి ఎర్రాజీరావు,వార్డు జనసేన నాయకులు మూది నాగరాజు, టిడిపిమహిళా నాయకురాలు రేఖా జ్యోతి, ఎస్.కె. బేగం, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న బోమిడి.రమణ



**గోపాలపట్నం,డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** డిసెంబర్ 7 మేజర్ న్యూస్ గుర్తు తెలియని యాచకుడు 90వార్డు ఎన్ఏడి జంక్షన్ అంబేద్కర్ విగ్రహం వద్ద మ ృతదేహం ఉందని సమాచారం అందుకున్న ఎయిర్పోర్ట్ పోలీస్ సిబ్బంది దర్యాప్తు చేసి అనాధ అని నిర్ధారించి 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణకు తెలియ జేయగా వెంటనే స్పందించి జరగవలసిన అంత్య క్రియలు జరిపించే తన దాతృత్వాన్ని వెల్లడి చేశారు. ఈ కార్యక్రమంలో ఎయిర్పోర్ట్ పిసీ సుధాకర్, కుమార్,పోతల సతీష్, దాలిబోయిన రమేష్ , మురళి, శ్రీను, నరసింహ పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికి విద్యతో పాటు క్రీడలూ ముఖ్యమే

- కేజీబీవీలో మెగా మెడికల్ క్యాంప్, మెగా లైబ్రరీ, క్రీడా ప్రాంగణాలు ప్రారంభం
- ఆత్మీయ అతిథిగా హాజరైన యువ నేత గంటా రవితేజ

**● విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకభ్రత బాగ్చీ**



**ఆనందపురం, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం నేలతేరులో ఉన్న కస్తూరా్ గాంధీ బాలికల విద్యాలయ (కేజీబీవీ) ప్రాంగణంలో ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరంతో పాటు మెగా లైబ్రరీ, క్రీడా ప్రాంగణాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ పోలీస్ కమిషనర్ శంకభ్రత బగ్చీతో పాటు ఆత్మీయ అతితథిగా యువ నేత గంటా రవితేజ హాజరై మాట్లాడారు. శ్రీ మహాలక్ష్మి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కార్యక్రమంలో సీపీ బర్చీ మాట్లాడుతూ సరైన నిద్ర, ఆరోగ్యకరమైన ఆహారం, నియమిత వ్యాయామం ప్రతి ఒక్కరి జీవన విధానంలో ఉండాలని సూచించారు. అనంతరం ఆయన పాఠ శాలలో ఏర్పాటు చేసిన వాలీబాల్, టెన్నిస్, లాంగ్ జంప్ మైదానాలు, మెడికల్ క్యాంప్, లైబ్రరీ గదుల్ని ప్రారంభించారు. ముందుగా మదర్ థెరీసా, కస్తూరా్ విగ్రహాలకు పూల మాలలర్పించారు. రవితేజ మాట్లాడుతూ. కస్తూర్బా విద్యార్థులు విద్యతో పాటు క్రీడలూ అవసరమే ఇలాంటి అభివ ృద్ధి కార్యక్రమాలతో అంతర్జాతీయ స్థాయి స్కూళ్లకు పోటీ పడాలన్నారు. స్థానిక నాయకులు, సేవా సంస్థలు ముందుకొస్తే కేజీబీవీల స్థాయి మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. భీమిలి నియోజకవర్గంలోని ప్రతి కేజీబీవీ స్కూల్ను దత్తత తీసుకునేలా క ృషి చేస్తామని తెలిపారు. శ్రీ మహాలక్ష్మి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు. ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ కస్తూర్బా స్కూల్ను తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో దత్తత తీసుకొని దేశంలోనే నంబర్ వన్ స్కూల్గా అభివ ృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఇందుకోసం ఆధునిక ప్లేగ్రౌండ్, లైబ్రరీ, స్టేజీని ఏర్పాటు చేశామన్నారు. గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంప్ ఇక్కడ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కేజీబీవీ విద్యార్థులు నిర్వహించిన సాంస్క ృతిక కార్యక్రమాలు, హైజంప్, వాలీబాల్, టెన్నిస్ ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డీఈవో (వీఎస్పీ) ప్రేమ కుమార్, సమగ్ర శిక్షా ఈపీసీ డాక్టర్ జోగి చంద్రశేఖరరావు, సీఐ వాసునాయుడు, ఎస్సై సంతోష్ ఆనందపురం ఎంఈవో-1, 2 జోగేంద్రనాథ్. గంగరాజు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కోరుకొండ శివాజీ, వైస్ చైర్మన్ మంగా అప్పన్న, సభ్యులు దేవుడి కేజీబీవీ ఇన్చార్జి ప్రిన్సిపాల్ నాగమణి మహాలక్ష్మి కల్చర్ అసోసియేషన్ అధ్యక్షులు అధ్యక్షులు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ . మండల టిడిపి పార్టీ ప్రెసిడెంట్ తాత్రాజు అప్పారావు సర్పంచ్ బి ఆర్ బి నాయుడు బమ్మిడి తారక్ కాకర సురేష్ తదితరులు పాల్గొన్నారు

# రాత్రి పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్--3,4 పరిధిలో ఆర్టీసీ కాంప్లెక్స్, సిరిపురం, సత్యం జంక్షన్, సీతమ్మధర, డైమండ్ పార్క్ తదితర ప్రాంతాల్లో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ శనివారం అర్థ రాత్రి ఆకస్మికంగా పారిశుధ్య పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షణ నిర్వహించారు. ఈ సందరరేగా కమిషనర్ శానిటేషన్ కార్మికులతో మాట్లాడుతూ పట్టుదల, నిబద్ధత, చిత్తశుద్ధితో విధులను నిర్వర్తించాలని సూచించారు. రాత్రిపూట పారిశుద్ధ్య పనులు నగర పరిశుభ్రత, కాలుష్య నియంత్రణ, ప్రజల ఆరోగ్యం ,నగర సుందరీకరణ ను కాపాడటంలో అత్యంత కీలకమైనదని కమిషనర్ వెల్లడించారు. నగరం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, అందంగా ఉండేలా బాధ్యతతో పనిచేయాలని పారిశుద్ధ్య సిబ్బందికి కమిషనర్ సూచించారు. కమర్షియల్ ప్రాంతాల్లో రాత్రివేళ చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ, శానిటేషన్ నిబంధనల అమలు పర్యవేక్షణను కమిషనర్ సమీక్షించారు. వ్యాపార దుకాణాల నుండి నిర్దేశిత విధంగా చెత్త సేకరణ జరగడం, సమయానికి వ్యర్థాలను తొలగించడం, రాత్రి సమయంలో శుభ్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. రాత్రి పూట విధులకు హాజరైన కార్మికుల్లో ఎక్కువ మంది సమయానికి హాజరై పనులు చేస్తుండగా, మొత్తం 375 మందిలో 12 శాతం మంది రాత్రి విధుల్లో గైర్హాజరుగా ఉన్నట్లు గుర్తించారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు చెత్త తరలింపు వాహనాల కదలికను జాగ్రత్తగా పర్యవేక్షించి, పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దుకాణాల ముందు వ్యర్థాలను పడవేస్తూ నియమాలు ఉల్లంఘిస్తున్న వ్యాపారులను గుర్తించి, రాత్రి పూట "షి" టీమ్స్ ( శానిటేషన్ అండ్ హెల్త్ ఎనోర్స్మెంట్ బ ృందాల) ద్వారా భారీ జరిమానాలు విధించాలని ఆదేశించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుకపక్కనున్న ప్యాకేజ్--15 పరిధిలో ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన అదనపు కౌంటర్లను తొలగించడం లేదా ప్రతి దుకాణంపై రూ.10,000 జరిమానా విధించేందుకు టౌన్ ప్లానింగ్ విభాగం సహకారంతో తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు కమిషనర్ ఆదేశించారు. రాత్రి శానిటేషన్ వ్యవహారాల బాధ్యతలో ఉన్న ఎస్ ఎస్ --II అధికారి రాత్రి 1 గంట సమయంలో ఫీల్డ్‌లో లేకపోవడం, కార్మికుల హాజరు, సానిటరీ ఇన్స్పెక్టర్లు , వాహనాల వివరాలు లేకపోవడంపై కమిషనర్ తీవ్ర అసంత ృప్తి వ్యక్తం చేశారు. "రాత్రి శానిటేషన్‌పై పర్యవేక్షణను మరింత బలపరచాలని, పరిశుభ్రత పనుల్లో నిర్లక్ష్యం సహించనని ,ప్రతి ప్రాంతం శుభ్రంగా ఉండేలా అధికారులు, సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని ప్రజారోగ్య అధికారులకు టెలిఫోన్ ద్వారా ఆదేశించారు.

# ఘనంగా కాపుల ఆత్మీయ సమావేశం

**- పాల్గొన్న ఉత్తరాంధ్ర ప్రజా ప్రతినిధులు**



**విశాఖపట్నం, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** కాపు యువసేన ఆధ్వర్యంలో ఆదివారం ముదసర్లోవ పార్క్ ఆవరణలో కాపు సామాజిక వర్గ ఆత్మీయ సమ్మేళనం, కాపు సామాజిక వర్గ వనభోజనం కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర కి చెందిన కాపు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నేత శ్రీ బొత్స సత్యనారాయణ గారు పాల్గొని మాట్లాడుతూ ప్రతీ ఏడాది ఇలాంటి ఆత్మీయ సమావేశాలు నిర్వహించాలని కోరారు. కాపులంతా ఏకతాటి పైకి రావాలని కోరారు. వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ గారు మాట్లాడుతూ కాపు సమావేశంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని,కాపు సామాజిక వర్గం వారికి ఎవరికి ఎలాంటి సహాయం కావాలన్న తన ద ృష్టికి తీసుకురావాలని కోరారు. విజయనగరం ఎం పి శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎం ఎస్ ఎం ఈ చైర్మన్ శ్రీ టి.శివ శంకర్ గారు, తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ శ్రీ యశస్వి గారు, పొల్యూషన్ బోర్డ్ డైరెక్టర్ శ్రీ పంచకర్ల సందీప్ గారు, కార్పొరేటర్ శ్రీ ఉషశ్రీ, మాజీ ఎం పి బొత్స ఝాన్సీ గారు, మాజీ మంత్రి శ్రీ గుడివాడ అమర్నాథ్ గారు, మాజీ ఎమ్మెల్యే శ్రీ ధర్మశ్రీ, కాపు యువసేన ప్రతినిధులు సేనాపతి వెంకటేశ్, డాక్టర్ మద్రివేముల శ్రీనివాస్, డాక్టర్ నాగరాజు, జి వి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.




## రామతీర్థంలో సహస్ర శ్లోకి రామాయణ పారాయణం



**నెల్లిమర్ల, డిసెంబరు 7, మేజర్ న్యూస్ :** పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి దేవస్థానంలో ఆదివారం భగవత్ రామానుజ దాస బృందంతో సహస్ర శ్లోకి రామాయణ పారాయణం నిర్వహించారు. ముందుగా యాగశాలలో సుందరకాండ హవనం చేపట్టారు. అలాగే ఉత్సవమూర్తులకు వైభవంగా నిత్య కల్యాణం నిర్వహించారు. తరువాత భగవత్ రామానుజ దాస బృందం సభ్యులు అందాల రాజ గోపాలాచార్యులు ఆధ్వర్యంలో 72వ సహస్ర శ్లోకి రామాయణం, 70వ అవృత్తి పారాయణం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అలాగే స్వామివారిని విశేషంగా పూలదండలతో అలంకరణ చేశారు.

## గ్రామాలలో స్క్రబ్ టైఫస్ జ్వరాలుపై అవగాహన



**కొత్తవలస, డిసెంబర్ 7 (మేజర్ న్యూస్) :** మండలంలోని వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా "గోపాలకృష్ణ ఆదేశాలు మేరకు స్క్రబ్ టైఫస్ జ్వరాలుపై అవగాహనా కల్పిస్తున్నట్లు ఈ.ఓ. నరసింహారావు తెలిపారు. తుమ్మికాపల్లి,, అప్పన్నపాలెం, సీతంపేట దేవాడ, రామలింగాపురం, వీరభద్రపురం, చిన్నిపాలెం గ్రామాలలో అవగాహన కల్పించినట్లు తెలిపారు.ఓరియాంటియా సుట్సుగముషి అనే బాక్టీరియా వల్ల చిగ్గర్ మైట్ అనే కీటకం కుట్టడం వల్ల వస్తుందని తెలిపారు. కుట్టిన ప్రదేశంలో నల్లగా మచ్చలాగా ఏర్పడి దద్దుర్లు, పుండు లాగ ఏర్పడుతుందని తెలిపారు. జ్వరము రావడం, తలనొప్పి, కండరాలు నొప్పి వంటి లక్షణాలు కనబడతాయనీ తెలిపారు. ఏదైనా కీటకం కుట్టిన వెంటనే వైద్యుని సంప్రదించాలని తెలిపారు. సకాలంలో చికిత్స చేయించుకోవాలనీ తెలిపారు. ఇది అంటువ్యాధి కాదని, ఒకరి నుండి మరొకరికి రాదని తెలిపారు. పొలం పనులు, వృత్తి పరమైన పనులు కి వెళ్ళేటప్పుడు శరీరం కవర్ అయ్యేటట్టు దుస్తులు ధరించాలని, ఇంటి చుట్టూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఏవైనా కీటకాలు కుట్టిన వెంటనే గ్రామాలలో అందుబాటులో ఉన్న ఎమ్.ఎల్.హెచ్.పి.లకు, ఏ,ఎన్. ఏమ్స్, ఆశ వర్కర్స్కి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోఈ.ఓ.నరసింహారావు, పీ.హెచ్.ఎన్.జగదాంబ, హెచ్.వి.పద్మావతి, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఏం.ఎల్.హెచ్.పి.లు కామేశ్వరి, ధనలక్ష్మి, అనూషారాణి, గీతిక, ఏఎన్ఎమ్స్ దేవి, గౌరీ, బేగం, పద్మ, సత్యవతి, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## వాలీబాల్ విజేతలకు బహుమతులు పంపిణీ



**బొబ్బిలి, డిసెంబర్ 07, మేజర్ న్యూస్ :** బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బొబ్బిలి రాజా కళాశాల గ్రౌండ్లో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు జనసేన నాయకులు గిరడ అప్పలస్వామి చేతులు మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పోరాట సమితి అధ్యక్షులు సోరు సాంబయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

## బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా అప్పలచారి



**నెల్లిమర్ల, డిసెంబరు 7, మేజర్ న్యూస్ :** బిజెపి మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా దంతినాడ అప్పలచారి నియమితుల య్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం ఆదివారం ఆదేశాల జారీ చేసింది. అప్పలచారి బిజెపి మండల అధ్యక్షులుగా, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, నేషనల్ కౌన్సిల్ మెంబరుగా సేవలందించారు. సీనియర్ నాయకులుగా పార్టీకి చేసిన సేవలుకు గాను ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. ఆయన మాట్లాడుతూ ఓబీసీల అభివృద్ధితోపాటు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

# స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు

## - నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య



**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 7: మేజర్ న్యూస్ :** నగరంలో స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రబలకుండా నగర వ్యాప్తంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నారు. ముఖ్యంగా తుప్పలు, వ్యర్థాలు, చెత్తకుప్పలు లేకుండా యుద్ధప్రాతిపదికన పరిశుభ్రత చేపడుతున్నారు. అదేవిధంగా ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నారు. అనుమానిత కేసులను నమోదు చేసి తక్షణమే వైద్య సహాయం అందించేందుకు క ృషి చేస్తున్నారు. ఈ సందరేగా కమిషనర్ నల్లనయ్య మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు కూడా మరింత అప్రమత్తంగా ఉండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ముఖ్యంగా అయ్యన్నపేట, ధర్మపురి, గాజులరేగ వంటి విలీన గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య విధానాలపై ద ృష్టి సారించామన్నారు. చెత్తాచెదారాలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని చెప్పారు.

## భారీ కొండచిలువును హతమార్చిన స్థానికులు



**పూసపాటి రేగ, డిసెంబర్ 7, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పూసపాటి రేగలో భారీ కొండ చిలవను స్థానికులు ఆదివారం హతమార్చారు. స్థానిక రాజ వీధిలో ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో తొమ్మిది అడుగుల పొడవైన కొండచిలువను చూసి స్థానికులు భయాందోళనకు గురై పరుగులు తీశారు. దీనితో కొందరు పెద్దలు ధైర్యం వహించి కొండచెలువును అతి కష్టం మీద కర్రలతో కొట్టి చంపి వేయడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

# ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు : ఎస్ఐ



**చీపురుపల్లి డిసెంబర్ 7 మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక చర్యల్లో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తున్నామని ఎస్సై ఎల్ దామోదర రావు తెలిపారు. ఆదివారం పట్టణంలోని గరివిడి, లావేరు, రాజాం పోవు ప్రధాన మార్గాలలో వాహనాలను తనిఖీ చేశారు. ద్విచక్ర వాహనాలను మైనర్లకు ఇవ్వడం వలనే ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటి నివారణకు ప్రత్యేక చర్యలు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చేపట్టామన్నారు. హెల్మెట్లు లేకపోవడం వలన ప్రమాదాలు జరిగిన వెంటనే ప్రాణాలు కోల్పోవలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు, వాహనానికి సంబంధించిన రికార్డులు లేకపోతే అపరాధ రుసుములు విధిస్తున్నామన్నారు. ఆటోలు ఓవర్ లోడ్ కారణంగా జరిగే ప్రమాదాలు పట్ల ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తూ నిబంధనలకు విరుద్ధంగా నడిపిన ఆటోలుపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా అనుమానస్పద వ్యక్తుల నుండి వేలిముద్రలు సేకరించి అనుమానం కలిగిన వారిని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారిస్తున్నామని, వారిపై ఎటువంటి పాత కేసులు లేకపోతే విడిచి పెడుతున్నామన్నారు. పెరుగుతున్న నేరాలను అరికట్టడానికి ప్రత్యేక చర్యలు చేపట్టమన్నారు. అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే స్థానికులు పోలీసులకు సమాచారం అందజేయాలని కోరారు.

# 20 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోళ్ల




**లక్క వరపు కోట, డిసెంబర్ 6 (మేజర్ న్యూస్) :** ఎస్.కోట నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు బాధిత రోగులకు మొత్తం గా 20 మంది కి 1867605 రూపాయలు విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కోళ్ల రాంప్రసాద్ దంపతులు ఎల్ కోట క్యాంపు ఆఫీస్ లో ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మధ్య తరగతి కి చెందిన నిస్పహా యులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో అండగా వుంటుంది అని నియోజకవర్గం లోని అర్హత కలిగిన అందరికి పార్టీలతో సంబంధం లేకుండా అధికారంలోకి వచ్చాక వివిధ దఫాలుగా రూ. 2.60 కోట్ల చెక్కుల పంపిణీ చేశామని ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.

అటు ఎన్టీఆర్ ఆరోగ్య సేవ, ఇటు ఇన్సూరెన్స్ వంటి పథకాల ద్వారా రోగులకు ప్రభుత్వం సహాయం అందిస్తుంది అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్ర శేఖర్, రాష్ట్ర నగరాల సేనల నానాజీ, దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ గనివాడ బంగారు నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు కరెడ్ల ఈశ్వరరావు,పీఏసీఎస్ ఛైర్మన్లు జీ.ఎస్ నాయుడు, కోళ్ల శ్రీను, రామారావు, సర్పంచ్ మాకెన సీతారాం పాత్రుడు (నవీన్),కోళ్ల భూపాల్ నాయుడు,తెలుగు యువత ఉపేంద్ర,మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, తూర్పాటి రామారావు, గుమ్మడి ప్రసాద్, రాము నాయుడు,ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి చక్కా కిరణ్, అనకాపల్లి చెల్లయ్య,మాజీ సర్పంచ్ రాయవరపు రవి జనపురెడ్డి శ్రీను, మంచిన అప్పలసూరి, ఎర్నాయుడు, పెద్ద,మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి జన్మదిన వేడుకలు



నరసన్నపేట డిసెంబర్ 7 మేజర్ న్యూస్: నరసన్నపేట నియోజకవర్గ అభివృద్ధిప్రదాత, నిరంతరశ్రామికుడు, సీనియర్ నాయకులు శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి జన్మదినం సందర్భంగా నరసన్నపేట కేంద్ర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేశిన వేడుకల్లో పార్టీ శ్రేణులుపెద్ద ఎత్తున పాల్గొని, ముందుగా పార్టీ వ్యవస్థపాక అధ్యక్షులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు మాజీ కేంద్రమంత్రి వర్యులు స్వర్గీయ కింజరాపు యర్రంనాయుడు ,విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, అనంతరం పార్టీ శ్రేణుల తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేకు కటింగ్ చెయ్యడం జరిగింది, అనంతరం ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ హాస్పిటల్ లో గల రోగులకు పండ్ల కిట్లను నాయకులు,రమణమూర్తి హాస్పిటల్ కు చేశిన అభివృద్ధిని వివరించి పంపిణి చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కళింగ కార్పొరేషన్ చైర్మన్ రొనంకి కృష్ణం నాయుడు , రాష్ట్ర పొందర కార్పొరేషన్ చైర్మన్ దామోదర్ నరసింహులు, రాష్ట్ర వైశ్య డైరెక్టర్ జామి వెంకటరావు మండల అధ్యక్షులు, అడపా చంద్రశేఖర్, మిరియాపల్లి వెంకటప్పల నాయుడు, బగ్గ గోవింద రావు, బైరి భాస్కర రావు, సూరపు నారాయణ దాసు, శిమ్మ చంద్రశేఖర్ గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు ,రావాడ గణపతి రావు, బలగ ప్రహర్ష, మరియు వివిధ ప్రభుత్వహొదాలో ఉన్న సభ్యులు, మహిళసోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమానికి భాగస్వామ్యమే కీలకం

**– ప్రిన్సిపల్ సెక్రెటరీ సత్యనారాయణ**

**– శ్రీకాకుళంలో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు, కుల సంఘాల ప్రతినిధులతో సమీక్ష**




**శ్రీకాకుళం, డిసెంబర్ 07, మేజర్‌న్యూస్:** వెనుకబడిన తరగతుల సంక్షేమ కార్యక్రమాల పూర్తి విజయానికి వారి భాగస్వామ్యమే అత్యంత కీలకమని బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సత్యనారాయణ స్పష్టం చేశారు. ఆదివారం శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు, కుల సంఘాల ప్రతినిధులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో విజయవంతమైన 'ఆదరణ 1, 2' కార్యక్రమాలకు కొనసాగింపుగా 'ఆదరణ 3' కార్యక్రమాన్ని నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భావిస్తున్నారని, ఇందులో భాగంగా కుల సంఘాల ప్రతినిధులు, ప్రజల అభిప్రాయాలు, సూచనలు తీసుకొని గతంలో కంటే మెరుగైన విధానాన్ని రూపొందించాలని ఆదేశించారని తెలిపారు. దానికి అనుగుణంగానే జిల్లాల్లో పర్యటించి అభిప్రాయాలు సేకరిస్తున్నామని సత్యనారాయణ వివరించారు. ఈ పథకంలో భాగంగా ఇప్పటివరకు 550 వృత్తిపరమైన పరికరాలను గుర్తించడం జరిగిందని, వృత్తిపరంగా ఆధునిక పరికరాలను, నైపుణ్యాన్ని అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బీసీల జనాభాను అనుసరించి పథకాలు అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు వెల్లడించారు. బీసీ ప్రొటెక్షన్ యాక్ట్ ముసాయిదా తయారీ వెనుకబడిన తరగతుల రక్షణ కోసం బీసీ ప్రొటెక్షన్ యాక్ట్ ముసాయిదా తయారవుతోందని సత్యనారాయణ వెల్లడించారు. బీసీలకు విద్యా, సామాజిక, ఆర్థిక రక్షణ కల్పించడమే ఈ ముసాయిదా ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో పలు కుల సంఘాల ప్రతినిధులు తమ సమస్యలు, అభిప్రాయాలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. రజక కార్పొరేషన్ డైరెక్టర్ దుర్గారావు ఆధునిక ధోబీ ఘాట్‌ల నిర్మాణాన్ని కోరగా, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ఇప్పిలి జగదీశ్వర్ రావు యాదవులకు బంజరు భూములు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. కమ్మరి, కలుస్తులకు టార్పాలిన్లు సరఫరా చేయాలని, విశ్వబ్రాహ్మణులకు ఇంటి దగ్గర కలపకు కొంతవరకు అనుమతిస్తే అధికారుల వేధింపులు తగ్గుతాయని ఆ సంఘం ప్రతినిధులు కోరారు. పలు కుల సంఘాల ప్రతినిధులు బీసీలకు పింఛన్ వయస్సును 50 సంవత్సరాలకు తగ్గించాలని అభ్యర్థించారు. నాయి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు ఆసుపత్రులు, దేవాలయాల్లో ప్రత్యేక పోస్టులు, బ్యూటీ పార్లర్, స్పా ఏర్పాటుకు రుణాలు ఇవ్వాలని కోరగా, పొందర కూరాకుల కులాల వారు మోపెడ్స్, బోర్ వెల్స్, రైతు బజార్లలో షాపులు ఏర్పాటు చేసేందుకు అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అవసరాలకు తగిన పరికరాలు అందజేయాలని కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణం నాయుడు మాట్లాడుతూ అన్నారు. స్థానిక అవసరాలకు పనికొచ్చే వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను బీసీలకు అందజేయాలని కోరారు. కుల వృత్తుల యూనిట్లకు విద్యుత్ రాయితీ కల్పించాలి అని కోరారు. ఈ సమావేశంలో డీఆర్వో ఎస్.వి. లక్ష్మణమూర్తి, జిల్లా బీసీ సంక్షేమాధికారిణి అనురాధ, బీసీ కార్పొరేషన్ ఈడీ గడ్డెమ్మ, జిల్లా ప్రత్యేకాధికారి మారెళ్ళ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి




**మెలియాపుట్టి, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. ఆదివారం మెలియాపుట్టి మండలం చాపర జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శ్రీకాకుళం జిల్లా 41 వ కౌన్సిల్ సమావేశం యూటీఎఫ్ నాయకులు ఘనముగా నిర్వహించారు. ఈ సమావేశానికి పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... ఈ సమావేశానికి నాయకునిగా కాకుండా ఒక అభిమానగా హాజరయ్యాన న్నారు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ నాయకులు తీవ్రంగా కృషి చేస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయులకు అన్ని విధాలుగా ప్రభుత్వం మేలు చేస్తుందని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కరించడం జరుగుతుందన్నారు. యుటిఎఫ్ ఒక శక్తివంతమైన సంఘమని అన్ని సంఘాల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు .యుటిఎఫ్ జిల్లా నాయకులకు ఎమ్మెల్యే ఎంజిఆర్ 50 వేల రూపాయలు విరాళం అందజేశారు. అంతకుముందు యుటిఎఫ్ నాయకులు నృత్యాలు చేస్తూ ఎమ్మెల్యే ఎంజీఆర్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశంలో జిల్లా ,మండల యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు ,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# కాశీబుగ్గ నూతన సిఐ గా రామకృష్ణ



**పలాస, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** కాశీబుగ్గ నూతన సిఐ గా వై రామకృష్ణ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన పి సూర్యనారాయణ బదిలీ కావడంతో ఆయన స్థానంలో సిఐ గా రామకృష్ణ బాధ్యతలు చేపట్టారు. రామకృష్ణ గతంలో ఇక్కడ పనిచేయడం వల్ల ఈ ప్రాంతంపై ఆయనకు పూర్తిస్థాయి అవగాహన ఉంది. దీనితో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణ,శాంతి భద్రతలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది.

# ఆదరణ 3.0 అమలు పై కార్యాచరణ సమావేశం




**శ్రీకాకుళం, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ చీఫ్ సెక్రటరీ అట్టాడ రవి బాబ్జి ఆదివారం రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్, బీసీ సంఘ ప్రతినిధులు తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీ కులాల ప్రతినిధులు, కుటుంబ సభ్యులతో ఆదరణ 3.0 అమలులో భాగంగా అందరితో అభిప్రాయాలు తీసుకొని అమలు చేయు కార్యక్రమంలు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాలింగ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణం నాయుడు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరము బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ అట్టాడ రవి బాబ్జి, చీఫ్ సెక్రటరీ ని చిరు సత్కారం చేశారు.

# త్రాగు నీటి సమస్యని తొలగించిన స్థానిక సర్పంచ్ భాను



రణస్థలం, డిసెంబర్ 7, మేజర్ న్యూస్: రణస్థలం పంచాయితీ ఎస్సీ కాలనీ లో ఉన్న వాటర్ మోటార్ పాతది కావటం వలన గత కొన్ని రోజులుగా కాలనీ ప్రజలు నీటికి ఇబ్బంది పడుతున్నారు అని తెలుసుకొని ఆ పాత మోటార్ తీసి కొత్త మోటార్ వేసిన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట బానోజీ నాయుడు ఆదివారం దగ్గరుండి బాగు చేయించారు. దీనితో కాలనీ వాసులకు త్రాగునీటి ఇబ్బంది తొలగింది. ఈ కార్యక్రమంలో రణస్థలం మండల జనసేన నాయకులు సువ్వాడ రామారావు, వార్డు మెంబర్ కార్లి సీతారాములు, కుప్పిలి కేశవ పిట్ట రమేష్ కొంద్రు ఆదినారాయణ కుప్పిలి గురువులు కుడితి వెంకట్ బొమ్మలాట మోహన్ దీపిల్లి పొట్టి మొదలగు వారు పాల్గొనటం జరిగింది.

# అప్పన్న సన్నిధిలో విరాట్ కోహ్లి..

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

సింహాచలం సింహాద్రి అప్పన్న కొండపై ప్రముఖులతో రాక తో కళకళలాడింది. శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామివారి సన్నిధి కి ఆదివారం ప్రముఖ క్రికెటర్ విరాట్ కోహ్లి, ఆయన కుటుంబ సభ్యులు, ఆసియా కప్ టీమిండియా మాజీ మేనేజర్ పి. వెంకట రామ్ ప్రశాంత్ టీమిండియా ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్, ఫీల్డింగ్ కోచ్ దిలీప్, ఏసిఏ ప్రతినిధి విష్ణు అప్పన్న సేవలో నిమగ్నమయ్యారు. దేవస్థానం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధ, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వర్ రావు, పర్యవేక్షణ అధికారి కంచి మూర్తి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా కప్పస్తంభం ఆలింగనం కార్యక్రమం నిర్వహించి, అనంతరం స్వామివారి దివ్య దర్శనం కల్పించారు. వీరి రాకతో ఆలయ ప్రాంగణంలో నాదస్వరాలతో, వేదఘోషల మధ్య వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. దేవస్థానం తరపున స్వామివారి శేష వస్త్రం అందజేసి సత్కరించడం, అలాగే స్వామి వారి పటము ప్రసాదాలు వినయపూర్వకంగా అందజేశారు.

## రూ. 13.65 కోట్లతో డైట్ కాలేజ్ ఆధునికీకరణ పనులకు గంటా శంకుస్థాపన



పద్మనాభం, డిసెంబర్ 07, మేజర్‌న్యూస్: భీమిలి జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) కాలేజీలో రూ.13.65 కోట్లతో ప్రతిపాదించిన ఆధునికీకరణ పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కేంద్ర విద్యా శాఖ అనుబంధమైన డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోని విశాఖపట్నం, గుంటూరు, నెల్లూరు జిల్లా విద్యా శిక్షణ సంస్థల అభివ ృద్ధికి మొత్తం రూ.43.22 కోట్లు మంజూరు చేసిందని, దీని వల్ల రాష్ట్రానికి విద్యా పరంగా ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఆడిటోరియం, రూం తదితర మౌలిక సౌకర్యాల కల్పనకు రూ.4.80 కోట్లు.. అలాగే ఒకొక్కటి రూ.1.80 కోట్లతో రెండు హాస్టల్ భవనాలకు రూ.3.60 కోట్లు.. స్మార్ట్ క్లాస్ రూం లు, డిజిటలైజేషన్ కోసం రూ.1.16 కోట్లు.. స్టాఫ్ క్వార్టర్స్ కు రూ.1.03 కోట్లు.. క్యాంటీన్, ఫర్నీచర్, స్పోర్ట్స్, రిక్రియేషన్ సదుపాయాలు కల్పనలు రూ. 1.68 కోట్లు మంజూరయ్యాయని వివరించారు. ఈ పనులన్నీ గడువు లోపు పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. విద్యా రంగానికి కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో శాసనమండలి విప్ చిరంజీవిరావు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు, జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, ప్రిన్సిపాల్ లండ సుధాకర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, కూటమి నాయకులు గొలగాని నరేంద్ర, తమ్మిన సూరిబాబు, అనిల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జివిఎంసిలో పీజీఆర్ఎస్

-జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2025 సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్నట్టు జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

# నేడే మేరీ మాత ఉత్సవం

- ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి
- నిబంధనలు తప్పక పాటించాలని సూచన

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖ పాత నగరంలో మేరీ మాత పండగ అత్యంత వైభవంగా జరగనుంది. ఇతర జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు ఈ పండగకు తరలి రానున్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచే భక్తుల రాక ప్రారంభమైంది. గత ఏడాది కంటే ఈ ఏడాది భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో ఆ ప్రాంతం జన సమర్థంతోపాటు భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఈ దృష్ట్యా విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ముందస్తు చర్యలు తీసుకున్నారు. సుమారు 600 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. భారీగా భక్తజనం వస్తున్న సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న అవకాశం ఉన్న దృష్ట్యా వెంటనే స్పందించే విధంగా పోలీసులు సన్నద్ధంగా ఉన్నారు. ఇప్పటికే సంబంధిత పోలీసు అధికారులకు సిపి తగు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. విశాఖ వన్ టౌన్ ఏరియా నుంచి జన సందడి ప్రారంభమవుతుంది. భక్తుల కోసం ఇప్పటికే ప్రత్యేక బస్సులను ఆర్టీసీ నడపనుంది. దూర ప్రాంతాల నుంచి కూడా ప్రత్యేక బస్సు సర్వీసులను వేయడం జరిగింది. విశాఖ నగరంలో ప్రతి ఏడాది నిర్వహించే మేరీ మాత పండగ దృష్ట్యా పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాట్లతో పాటు పలు ట్రాఫిక్ నిబంధనలు కూడా అమలు చేస్తున్నారు. ఈనెల 8న మేరీ మాత పండగ సందర్భంగా వచ్చే భక్తులకు పలు



సూచనలు చేస్తున్నట్లు సీపీ శంఖబత్రబాగ్చి తెలిపారు. సి హార్స్ జంక్షన్ నుండి అలాగే కాన్వెంట్ ఫ్లై ఓవర్ క్రింద నుండి వచ్చు భక్తులు యొక్క వాహనాలు ద్విచక్రం, ఫోర్ వీలర్ బస్సులు ఏ వాహనమైన రైల్వే ట్రాక్ తరువాత ముందుకు వెళ్లి పోర్టు ట్రాఫిక్ మేనేజర్ ఆఫీస్ ముందు నుండి పాత



ఫైర్ స్టేషన్ ముందు నుండి పప్పులు మిల్లు గోడౌన్ రోడ్ నందు ఏర్పాటుచేసిన వాహనాలను పార్కింగ్ చేసి భక్తులు కాలినడకన వేదాంత గేటు గుండా గుడికి చేరుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా బీచ్ రోడ్డు మార్గము నుండి వచ్చే వాహనములు జిసిబి గేటు దాటిన తర్వాత వెంకటేశ్వర గుడి వద్ద ఏర్పాటుచేసిన పార్కింగ్ స్థలాల్లో వాహనములు పార్కింగ్ చేసి కాలినడకన గుడికి వెళ్లాలని తెలిపారు. వన్ టౌన్ ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ వైపుగా వచ్చే భక్తులు వారి వాహనములను కుడివైపున ఉన్న పాత రైల్వే యార్డులో పార్కింగ్ చేసి కాలినడకన మోషన్ బ్రిడ్జి గుండా గుడికి చేరుకోవాలని సూచించారు. సీ హార్స్ రైల్వే ట్రాక్ ప్రక్కన ఉన్న రోడ్డు గుడికి చేరుకునే వరకు మొత్తము రోడ్డు కాలినడకన వెళ్లే భక్తులకు కేటాయించడం అయిందని సదరు రోడ్డులో ఎటువంటి వాహనములకు ప్రవేశము లేదని స్పష్టం చేశారు. పై సూచనలు అన్ని భక్తులు గమనించి వారికి ట్రాఫిక్ వారు సూచించిన ప్రదేశములలో వాహనములను పార్కింగ్ చేసి ట్రాఫిక్ పోలీసువారికి సహకరించాలని విన్నవించారు.

### అప్రమత్తంగా ఉండాలి..

మేరీ మాత పండగ సందర్భంగా భారీ ఎత్తున ప్రజలు తరలివస్తున్న నేపథ్యంలో నేరస్తులు తమ చేతివాటం చూపించే అవకాశం ఉందని సి పి హెచ్చరిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు. తమ విలువైన వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలని సూచిస్తున్నారు. జేబుదొంగలు కూడా జనంలో కలిసిపోయి ప్రజల జేబులను కొల్లగొడతారని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే కట్టుదిట్టి పైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. అనుమానితుల పట్ల అశ్రద్ధ చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వెల్లడించారు. ఈ పండగ విజయవంతంగా నిర్వహించే విధంగా పోలీసు శాఖ పరంగా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు.

# నగరంలో అనధికార నిర్మాణాలను ఉపేక్షించం

- అనధికార నిర్మాణాల భవనాలను గుర్తించి కూల్చివేస్తున్న టౌన్ ప్లానింగ్ విభాగం
- ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్, బి. పి. ఎస్. పథకాలను 2025 ఆగస్టు 31 లోపున నిర్మించిన అనధికార నిర్మాణ భవనాల యజమానులు సద్వినియోగ పరుచుకోండి
- ఎల్.ఆర్.ఎస్, బి. పి.ఎస్ హెల్ప్ డెస్క్ వినియోగించుకోండి - జీవీఎంసీ కమిషనర్ కేతన్గర్

విశాఖపట్నం, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్: ప్రభుత్వం విడుదల చేసిన బిపిఎస్ పథకంలో నమోదుకై పలు భవనాల నిర్మాణదారులు అనధికారికంగా భవనాలు, భవనాలపై అదనపు అంతస్తులు నిర్మాణాలు జరుపుచున్నారని, వాటిని గుర్తించి టౌన్ ప్లానింగ్ విభాగం నిరంతర ప్రక్రియ జరుపుతూ పలు అనధికారిక నిర్మాణాలను కూల్చివేయడం జరుగుచున్నదని, ఎల్.ఆర్.ఎస్, బి. పి. ఎస్. పథకాలను సక్రమంగా వినియోగించుకుంటూ భవనాల యజమాను దారులు వారి భవనాలను క్రమబద్ధీకరించుకోవాలని, నగరంలో అనధికార నిర్మాణాలను ఉపేక్షించమని జీవీఎంసీ యంత్రాంగం వాటిని గుర్తించేందుకు నిరంతర నిఘా ప్రక్రియ జరుపుచున్నదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్డ్ ఆదివారం పత్రిక ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేశారు. విశాఖ నగర పరిధిలో అనధికార నిర్మాణాలను ,అదనపు అంతస్తుల నిర్మాణాలను చేపడితే ఉపేక్షించమని, అటువంటి వాటిని గుర్తించి వెంటనే జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం తొలగించే కార్యక్రమాలు చేపట్టిందని కమిషనర్ తెలిపారు. ఇప్పటికే బిపిఎస్ పథకంలో అక్రమ నమోదు కొరకు అనధికార నిర్మాణాలను , అదనపు అంతస్తులను నిర్మిస్తున్న పలు భవనాలను టౌన్ ప్లానింగ్ విభాగం గుర్తించి కూల్చి వేయడం జరిగినదని, జోన్ - 4 పరిధిలో వార్డు 29 లో ప్రకాశరావుపేట డోర్ నెంబర్ 12-55- 1.. 2 మూడవ అంతస్తు అనధికారిక నిర్మాణాన్ని, వార్డు 31 చాకలిపేట లో , గాజువాక శ్రీనగర్ లో అనధికారిక అదనపు అంతస్తులను కూల్చి వేయడం జరిగినదన్నారు. కావున అటువంటి అనధికార నిర్మాణాలకు భవనాల యజమానుదారులు ,బహుళ



అంతస్తుల యజమాను దారులు ,ప్రజలు పాల్పడరాదని కమిషనర్ హెచ్చరిం చారు. ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్, బి. పి. ఎస్. పథకాలను 2025 ఆగస్టు 31 లోపున నిర్మించిన అనధికార నిర్మాణ భవనాల యజమానులు, బహుళ అంతస్తుల నిర్మాణ దారులు సంబంధిత భవనాలను, అంతస్తులను క్రమబద్ధీ కరించుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు. 2025 ఆగస్టు 31వ తేదీ తర్వాత నిర్మించిన అనధికార భవన నిర్మాణాలు , ప్రస్తుతం అనధికారికంగా జరుపుచున్న నిర్మాణాలు బిపిఎస్ పథకంలోనికి వర్తించవన్నారు. ఎల్ఆర్ఎస్, బిపిఎస్ పథకాల సదవకాశాన్ని సద్వినియోగ పరుచుకునేందుకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయం టౌన్ ప్లానింగ్ విభాగం ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసిందని,హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్లు 9154282649, 9154282654 ల కు ఫోన్ చేయడం ద్వారా గాని, లేదా గుర్తింపు పొందిన లైసెన్సు టెక్నికల్ పర్సన్స్ ద్వారా 2025 ఆగస్టు 31వ తేదీ లోపున నిర్మించిన మీ యొక్క అనధికార భవనాల కట్టడాలను క్రమబద్ధీకరించుకునే ప్రక్రియకు ముందుకు రావాలని,నిరీ?త కాలంలో ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని, భవనాల యజమానుదారులకు , ప్రజలకు కమిషనర్ సూచించారు. నగరంలో అనధికార కట్టడాలు, భవన నిర్మాణాలు జరుగుచున్నట్లయితే వెంటనే జీవీఎంసీ టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0009 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారాన్ని తెలియచేయవచ్చునని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




# నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)

**: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**

**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 07, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని (పి జి ఆర్ ఎస్ ) నేడు సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ తో పాటు జిల్లాలో అన్ని మండల, డివిజన్ స్థాయి కార్యాలయాల్లో సోమవారం పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా కాల్ చేసి తెలుసుకోవాలని అర్జీదారులకు కలెక్టర్ సూచించారు. పి జి ఆర్ ఎస్ కు హాజరు కాని అర్జీదారులు(మీ కోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ద్వారా కూడ అర్జీలు నమోదు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.



# ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో

**– అనకాపల్లిలో నేడు ప్రజా దర్బార్**



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోగల 80, 81, 82, 83, 84, వార్డు ప్రజా సమస్యల కోసం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామక ృష? ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 9 గం నుండి మధ్యాహ్నం 1 గంట వరకు గుండాల జంక్షన్ దరి ఆర్ఓ ఆఫీస్ నందు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని అధికారులతో కలిసి ఎమ్మెల్యే కొణతాల నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి సంబంధించిన 5 వార్డుల ప్రజలు (80, 81, 82, 83, 84) ప్రజా సమస్యలు పరిష్కార వేదికను వినియోగించుకోవలసినదిగా కోరుతూ కూటమి నాయకులు, కార్యకర్తలు, మీ మీ వార్డుల పరిధిలో ఉన్నటువంటి ప్రజలను చైతన్యపరిచి, వారి సమస్యలకు పరిష్కారాన్ని చూపుటకు ఈ వేదికను వినియోగించు కోవలసినదిగా కోరుతున్నానని అన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో కూడా రాణించాలి

**: ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్**




**అచ్చుతాపురం, డీసంబర్ 7, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం మండలం క్రైట్స్.జూనియర్ కాలేజ్లో ఫ్రెషర్స్ డే వేడుకలు ఆదివారం ఉత్సాహభరితంగా జరిగాయి. అచ్యుతాపురంలోని క్రైట్స్ విద్యా విహార్ స్కూల్ ప్రాంగణంలో నిర్వహించినకార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ఎమ్మెల్యే చేతుల మీదుగా.అందించారు విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చదువులతో పాటు క్రీడలు, ఇతర కార్యక్రమాల్లో రాణించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఉన్నత విద్యతో బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలని, పట్టుదలతో ముందుకు సాగాలని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. విద్యార్థులు జీవిత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపకులు రెడ్డి అప్పలనాయుడు, క్రైట్స్ విద్యా విహార్ కరెస్పాండెంట్ రెడ్డి గణేష్, శంకర్ పాల్గొన్నారు.

# ఎక్కడ చెత్త అక్కడే కంపు కొడుతున్న మండల కేంద్రం



**రావికమతం, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో గడచిన ఐదు రోజులుగా పారిశుధ్య పనులు నిలిచిపోయాయి. గ్రామంలో ఊడ్చిన చెత్త తరలించేందుకు డంపింగ్ యార్డ్ లేక పారిశుధ్య కార్మికులు పారిశుధ్య పనులు నిలిపివేశారు. ఇంతవరకు గ్రామంలో వీధులు ఊడ్చిన చెత్తను స్మశాన వాటిక, ఎస్సీ కాలనీ వద్ద పోసేవారు. ఇక్కడ చెత్త పోయడం పై నిరసనలు వ్యక్తం కావడంతో చెత్తను పోసేందుకు స్థలం లేక పారిశుధ్య పనులు మానుకున్నారు. సర్పంచ్ పంచాయతీకి శాశ్వత డంపింగ్ యార్డ్ కు స్థలం కేటాయించాలని కోరిన మేరకు రావికమతంలో కేటాయించిన స్థలం వివాదం లో చిక్కుకుంది. తదుపరి గుడివాడ పంచాయతీ లో ప్రభుత్వ స్థలం కేటాయించెందుకు స్థల పరిశీలన చేశారు. దీనిని కేటాయించేందుకు తదుపరి చర్యలు తీవ్ర జాప్యం అవుతుంది. దీంతో గత్యంతరం లేని పరిస్థితిలో పారిశుధ్య పనులు నిలిపివేశారు.

# సిఐటియు జాతీయ మహాసభలో జయప్రదం జయప్రదం చేయండి



**నర్సీపట్నం, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం లో సిఐటియు ఆధ్వర్యంలో మహాసభలు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఈరెల్లి చిరంజీవి దంట్ల శివ మాట్లాడుతూ ఆల్ ఇండియా మహాసభలు విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జాతీయ మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలకు కార్మికులందరూ రావాలని అన్నారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోర్సును వెంటనే రద్దు చేయాలని పని గంటలు విధానాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు భవనిర్మాణ కార్మికులకి సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని స్కీం వర్కర్లు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనాలు కార్మికులకి అమలు చేయాలని అన్నారు జనవరి 4వ తేదీన ఆర్కే బీచ్ లో జరిగే బహిరంగ సభను కార్మికులు జయప్రదం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్ యూనియన్ నాయకులు సత్తిబాబు శ్రీను పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక

**- గురువులకు ఘన సత్కారం**

**- కష్టంలో ఉన్న తోటి స్నేహితుడికి సాయం**



**దేవరాపల్లి, డిసెంబరు 7, మేజర్‌న్యూస్:** ఇరవై ఏడేళ్ల (1997-1998) కిందట దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్నారు. ఈ పూర్వ విద్యార్థినీ, విద్యార్థులంతా మరలా ఆదివారం తెనుగుపూడి గురుకులానికి ఆనుకుని ఉన్న ఓ ఉద్యాన క్షేత్రంలో కలుసుకున్నారు. అందరు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. కుటుంబ యోగ క్షేమాలు తెలుసుకున్నారు. అందరు ముచ్చట్లాడుకున్నారు. అనాటి నుంచి నేటి వరకు తమ జీవితంలో చోటు చేసుకున్న చేదు, తీపి జ్ఞాపకాలతో పాటు అనుభవాలను మనసారా చెప్పుకున్నారు. అప్పట్లో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ఆహ్వానం పలికి వారిని తమకు తోచిన విధంగా గౌరవించారు. తమతో కలిసి చదువుకున్న రైవాడకు చెందిన గొలగాని రమణ అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలిసి అందరు బాధపడ్డారు. తమకు తోచిన ఆర్థిక సాయాన్ని ( రూ. 10వేలు) అప్పటికప్పుడు అందజేసి ఆపన్నహస్తం అందించారు. భవిష్యత్తులో తమ తోడ్పాటునందిస్తామంటూ తమ నేస్తానికి భరోసా ఇచ్చారు. అందరు కలిసి విందు ఆరగించారు. ఆనాటి బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ కాసేపు ఆటవిడుపుగా ఆట, పాటలతో ఆనందంగా గడిపారు. సాయంత్రం అందరు ఒకరికొకరు వీడ్కోలు పలుకుతూ వారి గమ్యస్థానాలకు చేరుకున్నారు.

# మునగపాక మండలాన్ని నక్కపల్లి రెవెన్యూ డివిజన్లో చేర్చవద్దని రిలే నిరాహార దీక్షలు

**మునగపాక, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 1491 ప్రకారం నక్కపల్లిలో నూతనంగా రెవిన్యూ డివిజన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఆ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో ప్రస్తుతం అనకాపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి మునగపాక మండలాన్ని అనకాపల్లి నుంచి తొలగించి నక్కపల్లిలో విలీనం చేసే ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ,అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ నాయకత్వంలో దిగువన ఉదహరించినటువంటి తేదీలలో మునగపాక పిఎసిఎస్ సమీపంలో ఈనెల 8 తేదీ సోమవారం నుండి తేదీ18 వరకు రిలే నిరహర దీక్షలు చేయడానికి మండలంలో గల అన్ని గ్రామాల ప్రజలు సంబంధించినటువంటి ప్రజలు, రైతులు పాల్గొనే విధంగా కార్యచరణ రూపొందించినట్లు మండల వైసీపీ కన్వీనర్ ఆడారి గణపతి అచ్చం నాయుడు తెలిపారు, కావున మండలంలో గల సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు ప్రజలు, పాల్గొనాలని అన్నారు.




## రైస్ మిల్లును తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిక్

**పాలకొండ, మేజర్ న్యూస్ :** మండలం లో తుమరాడ గ్రామం లో రైస్ మిల్లులను సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ ఆదివారం తనిఖీ చేశారు. మిల్లుకు వస్తున్న ధాన్యం, తూకం తదితర అంశాలను పరిశీలించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలులో లోపాలు లేకుండా చూడాలన్నారు. బస్తాకు అదనంగా ధాన్యం తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయనతో పాటు సీఎస్ డీటీ సన్యాసిరావు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



## ధాన్యం కొనుగోలు, రైతు ఆదాయంపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

– క్షేత్ర స్థాయిలో తనిఖీలు, నిబంధనల ప్రకారం కొనుగోలు చేపట్టాలి – గోనె సంచులు, తూకాలపై స్పష్టమైన ఆదేశాలు

– జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి





**సీతానగరం, డిసెంబర్ 07 (మేజర్ న్యూస్) :** జిల్లా కలెక్టర్ డా. ఎన్ ప్రభాకర రెడ్డి ఈరోజు సీతానగరం మండలం, కోట సీతారాంపురం గ్రామాన్ని ఆకస్మికంగా పర్యటించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను, రైతులకు ఎదురవుతున్న సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ముందుగా ధాన్యం నూర్పిడి జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించి, రైతులు, సిబ్బందితో మాట్లాడారు. ధాన్యాన్ని నిబంధనల ప్రకారం తూకం వేయాలని ఆదేశించారు. గోనె సంచులు, రవాణా సౌకర్యం ఆర్బీకేల నుండే కల్పిస్తున్నామని అధికారులు వివరించారు. రవాణా ఖర్చు రైతులకే చేరుతోందా లేదా అని కలెక్టర్ పరిశీలించారు. ఆర్.బి.కే.కి వచ్చి ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించారు. తమ కేంద్రంలో తేమ శాతం 17% కంటే తక్కువగా ఉందని, ఎటువంటి సమస్య రాలేదని సిబ్బంది తెలిపారు. ?ధాన్యం కొనుగోలు అంశం తర్వాత, కలెక్టర్ రైతులతో వ్యవసాయానికి సంబంధించిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ ప్రాంతం డ్రై ఏరియా కావడంతో రైతులు ఎక్కువ ఇబ్బంది పడకుండా, అధిక ఆదాయం కోసం రబీలో హార్టికల్చర్ వైపు మొగ్గు చూపాలని సూచించారు. హార్టికల్చర్‌లో ఆదాయం పెరుగుతుందని, ఇంత ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదని వివరించారు. రైతులు తమకు బోర్ వెల్స్ సరిగా పడటం లేదని, కెనాల్ సౌకర్యం కావాలని కలెక్టర్‌ని కోరారు. గ్రౌండ్ వాటర్ అధికారులతో మాట్లాడి, ఆ ప్రాంతంలో బోర్ వెల్స్ ఎక్కడెక్కడ పడతాయో సర్వే నివేదికలు అందజేయాలన్నారు.

## ఆకర్షణలకు లోనైతే బంగారు భవిష్యత్తు చీకటిమయం

– బాల్య వివాహాలు వల్ల అనర్థాలు – బాలికల ఆశ్రమ పాఠశాలలో అవగాహన సదస్సు



**సీతంపేట డిసెంబర్ 7 (మేజర్ న్యూస్) :** పాఠశాలలు, కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థినిలు లేనిపోని ప్రేమ అనే ఆకర్షణలకు లోనై బంగారు భవిష్యత్తు చీకటిమయం అవుతుందని బాల్య వివాహాల వల్ల నష్టపోతున్నారని సీఎం ఓ చల్ల చిరంజీవులు సూచించారు. సీతపేట బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 8 9 10 తరగతుల విద్యార్థినులకు విద్యార్థి దశలో ప్రేమ అనే రెండు అక్షరాలకు ఆకర్షితులైతే జీవితంలో జరిగే పరిణామాలపై దిశ నిర్దేశం చేశారు ఈ సందరరేగా ప్రేమ అనే రెండు అక్షరాలకు లోనైతే జీవితములో ఏం జరుగుతుందో వీరిని నమ్ముకున్న తల్లిదండ్రులు ఏమవుతారో అని తెలియజేసే వీడియోలను స్క్రీన్ పై ప్రదర్శించి చూపించారు చదువుకోవలసిన దశలో కొంతమంది కుర్రాళ్ళు లేనిపోని ఆకర్షణలకు గురి చేస్తే వ్యామోహితులై భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారు అని అన్నారు.

ప్రేమంటే విద్యార్థులు ఊహించుకునేది కాదు అని ప్రేమలో ఎంతో పవిత్రత ఉందని ప్రేమంటే మనలను నమ్మి మనకు ఏ లోటు లేకుండా చూస్తున్న తల్లిదండ్రులు అన్నదమ్ములు అక్క చెల్లెలు ప్రేమించడం ఆపదలో ఉన్న వారిపై జాలీ దయ చూపించి వారిని ఆదుకోవడం మనకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్న గురువులను ప్రేమించి అభిమానించడమని పేర్కొన్నారు అంతేకానీ మోసపూరితమైన ఆకర్షణలకు గురై ఇటు మిమ్మల్ని అటు మిమ్మల్ని నమ్ముకున్న తల్లిదండ్రులను ఇక్కట్లకు గురిచేసి మీ జీవితాలను మీరే నాశనం చేసుకుంటున్నారని బాలికలకు అవగాహన కల్పించారు మంచిగా చదువుకొని భవిష్యత్తు లక్ష్యాన్ని సాధించి భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని, బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని దానివల్ల చాలా సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని సీఎంఓ సూచించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి వసంతలక్ష్మి హెచ్ డబ్ల్యు ఓ పి అమల మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు ఎంపీడీవో కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం : ఎంపీడీవో జి.పైడితల్లి వెల్లడి

**గరుగుబిల్లి, డిసెంబర్ 7, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలు పరిష్కారం నిమిత్తం మండల పరిషత్తు అభివ ృద్ధి కార్యాలయంలో సోమవారం నిర్వ హించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమమును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి జి.పైడితల్లి వెల్లడించారు.ఈమేరకు ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.ప్రతి సోమవారం మండల పరిషత్ అభివ ృద్ధి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమమును నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ అర్జీలను అందజేయాలని తెలిపారు ప్రజల సమస్యలు తెలియజేసిన సమస్యలను ఆయా శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టనున్నామని ఎంపీడీవో పైడితల్లి పేర్కొన్నారు.



## స్క్రబ్ టైఫస్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ వెల్లడి

భయం వద్దు,అప్రమత్తతే మందు...డాక్టర్ తిరుమల ప్రసాద్

జ్వరం రెండు రోజులు తగ్గక పోతే తనిఖీలు నిర్వహించాలి



**గరుగుబిల్లి, డిసెంబర్ 7, మేజర్ న్యూస్ :** స్క్రబ్ టైఫస్ గురించి భయ పడాల్సిన అవసరం లేదని అయితే సకాలం లో గుర్తిస్తే నయం చేయ వచ్చుని...అదే విధంగా భయం వద్దని అప్రమత్తతే మందు అని గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ వెల్లడిం చారు.మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆది



వారం స్థానిక విలేకరులతో మాట్లా డారు.స్క్రబ్ టైఫస్ అంటే ఇది ఒక బ్యాక్టీరియా వల్ల వచ్చే వ్యాధి "మైట్" అనే చిన్న కీటకం(నల్లి లాంటిది) కుట్టడం వల్ల ఈ బ్యాక్టీరియా మనిషి శరీరంలోకి ప్రవేశిస్తుందన్నారు.ఈ కీటకాలు ఎక్కువగా పొదలు, పచ్చిక బయళ్ళలో ఉంటాయన్నారు.కుట్టిన ప్పుడు ఆప్రదేశంలో నల్లని మచ్చ ఏర్పడు తుందన్నారు.ఈమేరకు ఈవ్యాధి ప్రజలు ఆందోళన చెంద కుండా మందులు వాడాలని ఇందు కు సంబంధించిన మందులు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో సిద్ధంగా ఉన్నాయని వైధ్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ పేర్కొన్నారు. జ్వరం అయిదు రోజులు తగ్గని యెడల తనిఖీలు నిర్వహించుకోవాలన్నారు.ముఖ్యంగా ఈవ్యాధిపై అశ్రద్ధ చేయ వద్దని తెలిపారు.ఇప్ప టికే గ్రామ పంచాయతీల పరిధిలోని ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లను అప్రమత్తం చేశామన్నారు. ఏగ్రామములోనైనా స్క్రబ్ టైఫస్ లక్షణాలు కనిపించిన యెడల తక్షణ మే సమాచారం అందించాలని వైద్య సిబ్బందికి తెలియజేయడం జరిగింద న్నారు.ఇళ్లు చుట్టూ శుభ్రతతో పాటు ఎలుకలను నియంత్రంచాలన్నారు. వ్యవసాయం పనులు చేసుకునే వారు అప్రమత్తంగా ఉండాలని చేతికి గ్లౌజులు వేసుకో వాలని డాక్టర్ తిరు మలప్రసాద్ సూచించారు.కీటకం కుట్టిన వెంటనే జ్వరం రాదని సుమా రు ఆరు రోజుల నుంచి పదకొండు రోజులు మధ్యలో ఈలక్షణాలు బయట పడతాయని పేర్కొన్నారు. తీవ్రమైన జ్వరం వస్తుం దని జ్వరంతోపాటు విపరీతమైన ఒళ్ళు నొప్పులు, పొడి దగ్గు ఉంటాయ న్నారు.సరి అయిన సమయంలో గుర్తించకపోతే వయసు పైబడిన వారికి,అదే విధంగా షుగరు వ్యాధి గ్రస్తులకు, రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఇది ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందన్నారు.స్క్రబ్ టైఫస్ ప్రాణాంతక వ్యాధి కాదని అయితే నిర్లక్ష్యం చేస్తే మాత్రం ప్రమా దమని డాక్టర్ తిరుమలప్రసాద్ పేర్కొ న్నారు.

# పుస్తుల తాడు చోరీ కేసులో ఇద్దరు వ్యక్తులకు జరిమానా

మెరకముడిదాం డిసెంబర్ 7 మేజర్ న్యూస్. మెరకముడిదాం ఉత్తరావల్లి గ్రామానికి చెందిన రాడ. శ్యామలత మెడలో ఉన్న బంగారు ఆభరణం రెండున్నర తులాల పుస్తెలతాడును కట్టర్ తో కట్ చేసి దొంగలించుకొని పారిపోయిన కేసు లో బుదరాయవలస పోలీసులు క్రైమ్ నెంబర్ 61/2019తో ముద్దాయిలుగా ఎ1 గా కుప్పిలి. రాజు బ్లైడుగాడు తండ్రి పెద సూరి, ఎస్సీ రెల్లి, 34 సంవత్సరాలు, తాళ్లాడ గ్రామం, సంతకవిటి మండలం ఎ2గా వలపురపు. బాబురావు తండ్రి లేటు సూరి వయస్సు 43 సంవత్సరాలు తాళ్లాడ గ్రామం, సంతకవిటి మండలం అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరిగింది. దీనిపై చీపురుపల్లి జె ఎఫ్ సి ఎం వారు తీర్పు వెల్లడించడం అయినది. ఎ 1 మరియు ఎ 2 లు ఐపీసీ సెక్షన్ 457, 380 కింద శిక్షార్హమైన నేరానికి దోషులుగా తేలారని మరియు వారు సిఆర్పీఎస్ సెక్షన్ 248(1) కింద నిర్దోషులుగా విడుదలయ్యారు. కానీ %ూ%.1 మరియు ఎ.2 ఐపీసీ సెక్షన్ 411 కింద శిక్షార్హమైన నేరానికి దోషులుగా తేలారు. వారు సీఆర్పీఎస్ సెక్షన్ 248(2) కింద దోషులుగా నిర్ధారించబడ్డారు. ఎ 1 మరియు ఎ.2 లకు ఒక్కొక్కరికి రూ. 3,000/- జరిమానా విధించబడింది. జరీమానా కట్టలేని ఎడల ఆరు నెలల పాటు సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సిగా తీర్పు ఉందని బుదరాయవలస సబ్ ఇన్స్పెక్టర్ జె.లోకేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# గర్భాం పాఠశాలకు పూర్వ విద్యార్థులు భారీ వితరణ

## ఔదార్యం చాటుకున్న పూర్వ విద్యార్థులు



**మెరకముడిదాం డిసెంబర్ 7 మేజర్ న్యూస్ :** ఒకప్పుడు వారంతా పూర్వ విద్యార్థులు. అప్పటిలో పాఠశాలలో మౌలిక వసతులు లేక చదువుల కోసం ఎన్నో కష్టాలు పడ్డారు. అప్పటి సమస్యలు తెలిసిన వారంతా తాము పడిన ఇబ్బందులను ఇప్పటి తరానికి దూరం చేయాలని నిశ్చయించుకున్నారు. తాము వివిధ మార్గాల్లో స్థిరపడి , తమ పాఠశాల బాగుకు నడుం బిగించారు. అనుకున్నదే తడవుగా చదువుకున్న పాఠశాల బాగుకు విరాళాలు పోగుచేశారు. "సొంత లాభం కొంత మానుకొని " గర్భాం ఉన్నత పాఠశాలకు తమ వంతు భూరి విరాళం సమర్పించేందుకు తామంతా ఏకమయ్యారు. "సరస్వతీ నిలయాల" ను ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు విరాళం లు సమర్పించి తమ యొక్క దాన గుణమును చాటుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలంటే లెక్కలేని సమస్యలు , ఖాళీగా తరగతి గదులుతో ఉన్న ఎన్నో ఇబ్బందులను తాము తెలుసుకొని పూర్వ విద్యార్థులు మనసు చలించిపోయింది. తాము చదువుకున్న రోజుల్లో అనుభూతులను నెమరు వేసుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలకు కొంత మేర సొంత నిధులను వితరణ చేసారు. విద్యార్థుల కష్టాలను కొంతమేరైనా తీర్చాలని ఉద్దేశంతో గర్భాం ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులుకు భారీ విరాళం సమర్పించారు. గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1992-93 బ్యాచ్ పదవతరగతి విద్యార్థులు సుమారు 25,000 రూపాయిలు విలువచేసే 10 సీలింగ్ ఫ్యాన్ లు, 40 ట్యూబ్ లైట్ లు, 5 ఫ్లడ్ లైట్లు తాము చదువుకున్న గర్భాం పాఠశాల కు వితరణ గా ఇచ్చి పలువురు ప్రశంసలు పొందారు. ముందుగా పాఠశాలకు వాగ్దానం చేసిన విదంగా పూర్వపు విద్యార్థులు అందరూ కలసి పాఠశాల ను సందర్శించి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఉమా టీచర్ హేమలత టీచర్ కు ఫాన్స్, లైట్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల పూర్వపు విద్యార్థి టి వి వి ఎల్ నరసింహం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ 100 రోజులు పదవ తరగతి విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి 10 వ తరగతి లో మంచి మార్కులు తెచ్చుకోవాలని 10 తరగతి విద్యార్థులందరికి దిశా , నిర్దేశం చేసారు. ఈ 100 రోజులు ముఖ్యమైన దశ అని, అందరూ కష్టపడి చదవాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమం లో పూర్వపు విద్యార్థులు టి.వి.విఎల్.నరసింహం, సావు శంకరరావు, పల్లి. మురళి కృష్ణ, పల్లేడ స్వామినాయుడు, జమ్ము. శ్రీను, రెడ్డి. సత్యనారాయణ 1992-93 యస్‌యస్‌సి బ్యాచ్ విద్యార్థులు హాజరయ్యారు.

# ఆర్టీసీ బస్సులో పోయిన పుస్తెలతాడును చేజిక్కించిన పోలీసులు




**పూసపాటిరేగ, డిసెంబర్ 7, మేజర్ న్యూస్ :** ఆర్టీసీ బస్సులో పోయిన బంగారపు పుస్తెలతాడును పూసపాటిరేగ పోలీసులు చేజిక్కించారు. ఎస్సై దుర్గాప్రసాద్ అందించిన వివరాల ప్రకారం గాజువాక డ్రైవర్స్ కాలనీ కి చెందిన విజయలక్ష్మి అనే మహిళ విశాఖపట్నం కాంప్లెక్స్ లో శ్రీకాకుళం వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు ఎక్కినట్లు ఆ సమయంలో జనాల్లో తులం న్నర బంగారపు పుస్తెలతాడు పోయినట్లు 112 కాల్ కు విజయలక్ష్మి ఫోన్ చేసింది. ఆ ఫోన్ కాల్ ఆధారంగా పూసపాటిరేగ స్టేషన్ పరిధిలోకి చేరుకున్న ఆర్టీసీ బస్సును ఎస్సై దుర్గాప్రసాద్ సిబ్బందితో కలిసి బస్సులు నిలుపుదల చేసి బస్సులో తనిఖీలను నిర్వహించారు. బస్సులో ఉన్న పాసింజర్లను విచారించి వాటి ఆధారంగా బంగారుపు పుస్తెలతాడును వెతికి రాబట్టారు. దొరికిన పుస్తెలతాడును పోలీస్ స్టేషన్లో సిబ్బంది సమక్షంలో బాధితురాలు విజయలక్ష్మికే అప్పగించారు.112 ఫోన్ కాల్ కు స్పందించిన పూసపాటిరేగ ఎస్సై దుర్గాప్రసాద్ , సిబ్బందిని సీఐ రామకృష్ణ, మండలానికి చెందిన పలు శాఖల అధికారులు అభినందించారు.

# రైస్ మిల్లులపై విస్తృత తనిఖీలు-నాలుగు బృందాలుగా ఏర్పాటు



**తెర్లాం, డిసెంబర్ 7 (మేజర్ న్యూస్) :** స్థానిక రెవెన్యూ యంత్రాంగం నాలుగు బృందాలుగా ఏర్పాటు చేసి రైస్ మిల్లులను విస్తృత తనిఖీలు నిర్వహించినట్టు తాసిల్దార్ జి హేమంత్ కుమార్ తెలిపారు ఈ నాలుగు బృందాలుగా హెచ్.డి.టి. సివిస్ డిటి ఎం.అర్. ఐ.అర్.ఎస్.డి.టి లను ఏర్పాటు చేసి మిల్లుల పనితీరుపై తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ జి హేమంత్ కుమార్ రికార్డులు క్వాలిటీ స్టాక్ నిల్వలు తదితర అంశాలపై దృష్టి కేంద్రీకరించి తనిఖీలు నిర్వహించారు. అలాగే రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన విధి విధానాల మేరకు ధాన్యం కొనుగోలులో మిల్లుల యాజమాన్యం ఏమైనా ఇబ్బందులు గానీ తరుగుద లలోను ఏమైన్నా తేడాలు చూపేతే తనదృష్టికి తీసుకురాలని సూచించారు. అలాగే తీసుకున్న ధాన్యం డబ్బులు పడ్డాయా ? లేదా అని అడిగి తెలుసుకున్నారు. మిల్లు యజమానులు ఏ రకమైన తప్పిదాలు చేస్తే మీ సమీపంలో లో ఉన్న వీఆర్వో లకు తెలియ జేయాలని ఆయన వివరించారు. ఈ కార్య క్రమంలో ఆయన తో పాటు సివిస్ డిటి అల్లు స్వర్ణలత హెచ్.డి.టి గొంగాడ సత్య నారాయణ ఎం.అర్.ఐ.ఎం. కృష్ణ మూర్తి నాయుడు అర్.ఎస్.డి.టి. రైతులు పాల్గొన్నారు.

# గ్రంథాలయం.. ఓ పవిత్ర దేవాలయం..!



**తెర్లాం, డిసెంబర్ 7 (మేజర్ న్యూస్) :** జాతీయ గ్రంథాలయ సమాఖ్య ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఓ పవిత్ర దేవాలయంగా భావించాలని గ్రంథాలయ అధికారి సి.హెచ్.కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయాలని తద్వారా విజ్ఞానంతో పాటు మనోవికాసం కూడా కలుగుతుందని సూచించారు. ముఖ్యంగా పిల్లలు విద్యార్థులు వచ్చి పాఠ్యపుస్తకాలలో రూపొందించిన చరిత్ర వీరుల గాధలు ఇతిహాస పురాణ గాధలు జానపద కళలు వంటి పుస్తకాలను చదవాలని ఆయన అన్నారు. ఆలీబాబా 40 దొంగలు జ్వాలా దీప రహస్యం పొడుపు కథలు హాస్య కథలు వంటి పుస్తకాల ద్వారా మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని పని ఒత్తిడి పెరిగి మనసు అనేక ఆలోచనల మధ్య సతమత మ వుతున్న వారికి మనోవికాసాన్ని అందిస్తుందన్నారు. అందుకే నాటి గ్రంథాలయ పితామహులు ఈ గ్రంథాలయాలను ఏర్పాటు చేసి మనోవిజ్ఞానాన్ని అందించి మనసుకు శాంతినిస్తుంది అన్నారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు పాఠకులు విద్యార్థులు పిల్లలు ఉన్నారు.

## పారాది గ్రామంలో సారిక కుటుంబాన్ని

# పరామర్శించిన వేణుగోపాల్ నాయుడు



**బొబ్బిలి, డిసెంబర్ 07: మేజర్ న్యూస్ :** పారాది గ్రామం వైయస్సార్సీపి పార్టీ సీనియర్ నాయకులు సారిక పైడ్రాజుగ మాతృమూర్తి సారికి లక్ష్మి కాలం చెల్లించారు.ఈ విషయాన్ని తెలుసుకున్న విజయనగరం జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ జనరల్ సెక్రెటరీ శ్రీ శంబంగి వేణుగోపాల నాయుడు పారాది గ్రామం వారి ఇంటి వద్దకు చేరుకొని వారి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.వారితోపాటు పారాది గ్రామ సర్పంచ్ ఉత్తరావల్లి ధనుంజయ నాయుడు. ఎంపీటీసీ అల్లాడ ఈశ్వరరావు. వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు. ఉత్తరావిల్లి అప్పలనాయుడు గారు(వార్డెన్) వైఎస్ఆర్సిపి పార్టీ రూరల్ సోషల్ మీడియా కన్వీనర్ అల్లాడ ప్రసాద్, మెట్టవలస సర్పంచ్ మాధవ ముఖ్య నాయకులు గ్రామ పెద్దలు ఉన్నారు.

# 175 మందికి ఉచిత వైద్య సేవలు



**బాడంగి, డిసెంబర్ 7, మేజర్ న్యూస్ :** స్థానిక ఎత్తు బ్రిడ్జి వద్ద గల దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో లీ హెల్త్ డొమైన్, లీ ఫార్మా లిమిటెడ్ సహకారంతో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు తదితరులు జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

శిబిరంలో ఆంత్రోపోమెట్రిక్ కొలతలు, చేతి పట్టు బలం, శరీర కూర్పు, ఎముకల సాంద్రత పరీక్షలు, డాక్టర్-పోషకాహార నిపుణుల కన్సల్టేషన్లు నిర్వహించగా మొత్తం 175 మంది లబ్ధి పొందారు.కార్యక్రమంలో కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎల్. సత్యం, దీక్ష వెల్ఫేర్ సొసైటీ సిఈఓ శాంతి, రైతుల జట్టు ఎఫ్ పిఓఎల్ ఈశ్వరరావు, లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి, డాక్టర్ రావుబాబు, న్యూట్రిషనిస్ట్ మాధురి, క్యాంప్ కోఆర్డినేటర్లు సరోజిని, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ బారికేడ్లను పోలీసులకు అందజేసిన మాక్సివిజన్ ఐ హాస్పిటల్

విశాఖపట్నం: నగరంలోని మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్స్ విశాఖపట్నం నగర ట్రాఫిక్ పోలీసులకు కొత్తగా రూపొందించిన ట్రాఫిక్ బారికేడ్లను అందజేసింది. ఆదివారం ఆ హాస్పటల్ వద్ద జరిగిన ఓ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏడిసిపి కె. ప్రవీణ్‌కుమార్ కి మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లోని సీనియర్ జనరల్ ఆప్తాల్మాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ రావు చేతుల మీదుగా ట్రాఫిక్ బారికేడ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బారికేడ్లు అధిక రద్దీ ఉన్న ప్రాంతాలలో ట్రాఫిక్‌ను నియంత్రించడంలో, రద్దీ సమయాల్లో రోడ్డు భద్రతను మెరుగుపరచడంలో పోలీస్ విభాగానికి సహాయపడతాయన్నారు. ఈ బారికేడ్ల అప్పగింత కార్యక్రమంలో నగర ట్రాఫిక్ ఏసిపి ఎస్. వాసుదేవ్ మరియు తూర్పు ట్రాఫిక్ సర్కిల్ I పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎం. శ్రీను, రిటైర్డ్ ఆర్ఎంఎస్ (ఇండియన్ పోస్ట్) సి. బాబురావు రెడ్డి పాల్గొని మ్యాక్స్ విజన్ చేపట్టిన ఈ కార్యక్రమంను ప్రశంసించారు. ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాల



ద్వారా ప్రజా సంక్షేమానికి మద్దతు ఇవ్వడంలో మాక్సివిజన్ ప్రయత్నాలను ప్రశంసించారు. నగరం యొక్క భద్రతకు తోడ్పడటంతో పాటుగా ట్రాఫిక్ రద్దీ నియంత్రించటానికి అంకితభావంతో కృషి చేస్తోన్న వారికి మద్దతు ఇవ్వడానికి ఇవి ఉపయోగపడతాయని అన్నారు.

## మహిళా రక్షణ శక్తి యాప్ ప్రథమ కర్తవ్యం

– ఏఎస్ఐ అరుణ కుమారి




**శ్రీకాకుళం, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం పట్టణ కేంద్రంలోని అరసవెల్లి సూర్యనారాయణ స్వామి దేవాలయం సన్నిధిలో మహిళలకు శక్తి యాప్ అవగాహన కార్యక్రమాన్ని శక్తి టీమ్ ఇన్చార్జ్, ఎ ఎస్సై అరుణ కుమారి నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులచే శక్తి యాప్ డౌన్లోడ్ చేయించి దాని ఉపయోగాలు తెలియజేశారు. అన్ని రకాల పోలీసు అవసరాలకు శక్తి యాప్ ఉపయోగపడుతుందని, ఆపద సమయంలో తక్షణ పోలీస్ సహాయం, యాప్ ఉపయోగించడం ద్వారా లభిస్తుందని అన్నారు. ఎటువంటి ప్రమాద సమయంలోనైనా యాప్ ఉపయోగిస్తే సమాచారం దగ్గర్లోని పోలీస్ స్టేషన్కు చేరుతుందని, 10 నిమిషాల వ్యవధిలో పోలీసులు అక్కడికి చేరుకుంటారని వివరించారు. ప్రతి మహిళ తన చరవాణిలో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, చరవాణిలో శక్తి యాప్ ఒక పోలీసు తో సమానం అని మహిళలకు వివరించారు. టీం సభ్యులు పాల్గొన్నారు.

## చరవాణిలో శక్తి యాప్ ఉంటే – రక్షణ మీ వెంటే

– టీం ఇంచార్జ్ గిరిధర్...




నరసన్నపేట డిసెంబర్ 7 మేజర్ న్యూస్: నరసన్నపేట మండలం మడపాం టోల్ ప్లాజా ప్రయాణికులకు లారీ డ్రైవర్లకు శక్తి యాప్ ఉపయోగాలను శక్తి టీం సభ్యులు వివరించారు. ప్రభుత్వం ఆధునిక టెక్నాలజీతో శక్తి యాప్ రూపొందించిందని, అన్ని రకాల పోలీస్ సేవలు తక్షణం అందేందుకు యాప్ దోహదపడుతుందని టీం ఇన్చార్జ్ గిరిధర్ అన్నారు. ప్రమాదాలు దొంగతనాలు నేరాలు దోపిడీలు జరిగిన వెంటనే యాప్ లోని టోల్ ఫ్రీ నెంబర్ల ద్వారా సమాచారం అందిస్తే తక్షణమే అక్కడ పోలీసులు చేరుకుంటారని తెలియజేశారు. నిరక్షరాస్యులైన యాప్ ఉపయోగించవచ్చునని టచ్ చేస్తే సమాచారం పోలీసులు చేరుతుందని అన్నారు. శక్తి టీం ఇన్చార్జ్ హెచ్సీ గిరిధర్, ఉమెన్ పీసీ యశోద, నేషనల్ హైవే అథారిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇద్దరు మావోయిస్టులు లొంగుబాటు..




**పాడేరు, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఎదుట ఇద్దరు మావోయిస్టులు లొంగిపోయరాని తెలిపారు. ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించి ఎస్పీ మాట్లాడుతూ. దిరిదో విజ్జల్ ఏ జైలాల్ (SZCM) అతని భార్య మడివి గంగి ఏ విమల ఏ భీమే(DVCM) చతిస్గడ్ సుకుమా జిల్లా పోలీసు అధికారుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోయిన సిపిఐ (మావోయిస్టు) పార్టీ 1) స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు (SZCM) దిరిదో విజ్జల్ ఏ జైలాల్, అతని భార్య డివిజినల్ కమిటీ మెంబర్ (DVCM) మడివి గంగి ఏ విమల ఏ భీమే లొంగిపోయారు. గత నాలుగు దశాబ్దాల పాటు, భార్య భర్తలు ఇద్దరు వివిధ హోదాలలో పని చేశారు. మావోయిస్టు పార్టీకి పట్టున్న ప్రదేశాలలో పోలీసులు కూంబింగ్ పెరగడం మరియు కొత్త పోలీస్ క్యాంప్ లు పెట్టడం వల్ల స్వేచ్ఛగా తిరగలేక ప్రాణ భయానికి గురికావడం, మావోయిస్టు పార్టీకి ప్రజల్లో ఆదరణ తగ్గిపోవడం మరియు పార్టీ భావజలం మీద భ్రమలు తొలిగిపోవడం, మావోయిస్టు పార్టీ యొక్క సిద్ధాంతాలకు విసిగిపోయి లొంగిపోయారు. చత్తీస్గఢ్, ఒడిషా, ఆంధ్రప్రదేశ్లో మావోయిస్టు సమూహాలు, భద్రతా బలగాల మధ్య నిరంతర ఎక్స్చేంజి అఫ్ ఫైర్లు మావోయిస్టు పార్టీ యొక్క అనేక టాప్ కేడర్లను కోల్పోవడంలోకి దారితీశాయి. ఈ వరుస ఘటనాలు భద్రత బలగాల చర్యలు మావోయిస్టుల కార్యకలాప సామర్థ్యంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపించాయి. వారి నాయకత్వం లో భారీ ప్రాణ నష్టం జరిగింది. కీలక సభ్యుల ఈ నష్టము వలన మావోయిస్టు పార్టీ మనుగడకు పెద్ద సమస్యగా మారింది. అన్నింటిని మించి వీరి యొక్క ప్రాంతంలో యువత కోసం పోలీసులు నిర్వహిస్తున్న అనేక ఉద్యోగ ఉపాధి అవకాశాలను,అభివృద్ధి కార్యకలాపాల గురించి తెలుసుకొని ఇటీవల కాలంలో ఏ పి ప్రభుత్వం యొక్క ఆకర్షణీయమైన పునరావాస విధానం, సరెండర్ రివార్డ్ అమౌంట్ తో పాటు భూమి, ఉద్యోగ,ఇతర ప్రయోజనాలను తెలుసుకొని మావోయిస్టు పార్టీని వీడి సాధారణ జీవితాన్ని గడపాలని నిర్ణయించుకోవడం జరిగిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి జిల్లాకు వచ్చి మావోయిస్టులు లొంగిపోవడం చూస్తుంటే అభినందనీయమని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ తెలిపారు. వీరిరువురు పలు హింసాత్మక ఘటనలలో పాల్గొన్నట్లు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన..




**నరసన్నపేట, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పసారు వీధి విజ్ఞాన్ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నరసన్నపేట సిటిజన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రాగోలు జేమ్స్ హాస్పిటల్ వారి సౌజన్యం తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్డియాలజీ, చెవి, ముక్కు, గొంతు, జనరల్ మెడిసిన్ సంబంధించిన వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి సుమారు 400 మందికి ఉచిత మందులు అందజేశారు. 53 మంది రోగులను గుర్తించి జేమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులతో పాటు 13 మంది వైద్య సిబ్బంది కూడా పాల్గొన్నారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ శిబిరాన్ని ఉపయోగించుకొని, వైద్య పరీక్షలు నిర్వహించుకుని, ఉచితంగా మందులు అందుకున్నారు. తమ వద్దకే ఆసుపత్రి వైద్యులు వచ్చి మందులు అందించిన పట్ల రోగులు సంతోషం వ్యక్తం చేశారు. సిటిజెన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులులో గౌరవ అధ్యక్షుడు పుచ్చల విశ్వేశ్వరరావు, ప్రెసిడెంట్ సువ్వారి మురళిధర్ రావు,కోశాధ కారి ఉప్పాడ పూర్ణారావు, మార్పు విజయకుమార్, రోణంకి క్రిష్ణంనాయుడు, ఇప్పలి జగన్నాథం,మాడుగుల మాధవరావు,ఎం. నరసింహమూర్తి,యాళ్ల జగ్గారావు. నూక ఉత్తరుడు,చింతాడ ధర్మారావు,కె.రమేష్.ఎస్. ఆనంద్ రావు,శ్రీకృష్ణ దేవరాయలు, గోందు సత్యం, కృష్ణ మూర్తి,పాల్గొన్నారు. ముఖ్యం గా సభ్యులు మాడుగుల మాధవరావు శిబిరంలో పాల్గొన్న వైద్యులకు సిబ్బందికి అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో జేమ్స్ సిహెచ్ .శ్వేత, కె.లక్ష్మి మాధురి,ఎం. దీప్తి రాణి, జేమ్స్ సిబ్బంది ఆర్.శంకర్ రావు, పిఆర్వో బి.దాలయ్య ఎ.ఎం. సిహెచ్ నారాయణ రావు పాల్గొన్నారు.

## మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయి

: సీఐ చంద్రశేఖర్రావు



**అచ్యుతాపురం, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అచ్యుతపురం పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర రావు అన్నారు. క్రీడల ద్వారా మనో వికాసం పెంపొందించు కోవచ్చునని పేర్కొన్నారు. కేంద్ర యువజన సర్వీసులు క్రీడల మంత్రిత్వ శాఖ పరిధిలోని మేరా యువ భారత్ శనివారం అచ్యుతాపురంలో నిర్వహించిన ఫిట్ ఇండియా ఆటలు పోటీ లలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నేటి యువత ఆటలపై మొగ్గు చూపించడం తగ్గించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడల్లో ప్రవేశ ఉన్నవాళ్లు జీవితంలో సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొంటారని అన్నారు. మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ జి. మహేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యువత కోసం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. అందులో భాగంగా ఫిట్ ఇండియా ఉద్యమంలో దేశ వ్యాప్తంగా ఆటలు పోటీలను నిర్వహిస్తుందని వివరించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలలో క్విట్ ఇండియా ఉద్యమం సమర్ధవంతంగా జరుగుతుందని తెలిపారు. ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల చైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ అచ్యుతాపురం వేదికగా మేరా యువ భారత్ ఆటలు పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇదే సహకారం భవిష్యత్తులో కూడా అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఆర్. లీలా ప్రసాద్, మీరా యువ భారత్ వాలంటరీలు వీసం రమ్య తదితరులు పాల్గొన్నారు. ఈ ఆటలు పోటీలు సుమారు 150 మంది యువతీ యువకులు పాల్గొన్నారు. వాలీబాల్, ఖోఖో, రన్నింగ్, లాంగ్ జంప్ పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

# సొంత నిధులతో శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనం తొలగింపు

**– టిడిపి పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు**



**పాయకరావుపేట, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట లింగాల కాలనీలో ఉన్న ఉన్నత పాఠశాల భవనం ఎన్నో ఏళ్లగా శిథిలావస్థ స్థితిలో ఉంది. పాములు సంచారంతో భయానకంగా, ప్రమాదకరంగా మారిన పాఠశాల భవనాన్ని టిడిపి పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు తన సొంత నిధులతో దగ్గరుండి పడగొట్టించి శుభ్రం చేయించారు.దీంతో ఆ ప్రాంతవాసులు ఎంతో సంతోషించి యాళ్ళ వరహాల బాబును ప్రశంసించి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత మంజూరు చేసిన నిధులతో త్వరలోనే నూతన పాఠశాల భవనం నిర్మించనున్నట్లు వరహాల బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీసం మహేష్,జూరెడ్డి ప్రసాద్,లెక్కల గోవిందు, ఆది రాజన్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

**– పాయకరావుపేట సబ్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం**




**పాయకరావుపేట, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల అనుబంధ సంస్థ అయినా స్పేసెస్ డిగ్రీ కళాశాల,జాతీయ సేవా పథకం ప్రత్యేక సేవ శిబిరం, అరట్లకోట నాలుగో రోజు కార్యక్రమంలో భాగంగా "మాదకద్రవ్యాలకు నో చెప్పండి" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాయకరావుపేట ఎస్.ఐ పురుషోత్తం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అప్పుడే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని విద్యార్థులకు సూచించారు. వ్యక్తిగత వికాసానికి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడానికి ఎన్ఎస్ఎస్ ఎంతగానో దోహదపడుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి పి. భాస్కరరావు, గ్రామ సర్పంచ్ పి. అప్పలనరస, వేముల వెంకటేశ్వరరావు, ఎన్. ఎస్. ఎస్ వాలంటీర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఎన్నిక అచ్చుతాపురం మండలం



**అచ్చుతాపురం, డీసంబర్ 7, మేజర్‌న్యూస్:** యుటిఎఫ్ అచ్యుతాపురం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా రెయ్యి రవికుమార్, మాత సూర్యలక్ష్మి ఈరోజు అచ్చుతాపురం లో కోణం పాలెం నందు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అచ్చుతాపురం మండల శాఖ నూతన కార్యవర్గం ఏర్పాటు జరిగినది. జిల్లా అధ్యక్షురాలు వత్సవాయి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నిరంతరం పోరాటాలు చేస్తుందని, పిఆర్సి కమిషన్ వేయించడానికి ప్రస్తుతం పోరాటం చేయవలసి వస్తుందని ఇటువంటి పరిస్థితి గత 50 సంవత్సరాల్లో ఎప్పుడూ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ లేకుండా ఉద్యమం చేసే తరుణమాసన్నమైందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం బకాయిలను దప దపాలుగా క్లియర్ చేస్తున్నప్పటికీ ఇంకా వేల కోట్ల బకాయిలు ఉపాధ్యాయులకు రావలసినవి పెండింగ్లో ఉన్నాయని అన్నారు. అదేవిధంగా బోధనేతర పనులు ఉపాధ్యాయులకు లేకుండా చేయాలని పోరాటాలు చేస్తున్నప్పటికీ అధికారులు రకరకాల భోదనేతర పనులను ఉపాధ్యాయులకు అప్పచెపుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల అధికారిగా పాల్గొన్న అధ్యక్షులు శ్రీ లక్ష్మి , ఎన్నికల పరిశీలికలుగా జీఎస్ ప్రకాష్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించబడింది. మండల అధ్యక్షులుగా మారిశెట్టి వెంకట అప్పారావు, అధ్యక్షులుగా రెయ్యి రవికుమార్, సహధ్యక్షులుగా వియ్యపు అరుణ మరియు గణేష్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా మాత సూర్యలక్ష్మి కోశాధికారిగా కడలి పారిజాతం ఆడిట్ కమిటీ కన్వీనర్ గా పీటర్ పాల్ మండల కార్యదర్శిలు గా కమల , సుభాషిని, కృష్ణకుమారి, టీఎ సత్యనారాయణ, హిమశ్రీ, ఉత్తంకుమార్ జిల్లా కౌన్సిలర్లుగా ఉప్పాడ రాము, సలీం, కేశవ, నీరజ, రవి, రాజుఎన్నికయ్యారు. వీరందరి చేత జిల్లా అధ్యక్షులు శ్రీలక్ష్మి యు టీ ఎఫ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై రైతులకు విత్తనాలు పంపిణీ

మునగపాక డిసెంబర్ 8 మేజర్ న్యూస్ రాయితీపై ఈ సీజనకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ జోస్నా కుమారి తెలిపారు, మినుములు నాలుగు కేజీలు 552, కాగా రాయితీ 162 రూపాయిలు పోను 390/చెల్లించాలని, అలాగే పెసలు నాలుగు కేజీలు రూ 540 కాగా సబ్సిడీ 160 రూపాయలు ఫోను 380/ రూపాయలు చెల్లించాలని, వరి(%=చీ=%-15048) 25 కేజీలు వరితనాల బస్తా 1075/ రూపాయలు కాగా రాయితీ 245 రూపాయలు పోను 830/ చెల్లించి, ఆసక్తి ఉన్న రైతులు తమ ఆధార్ కార్డు, భూమి పాస్ పుస్తకం గాని వన్ బి గాని, తీసుకువచ్చి రాయితీపై విత్తనాలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ జోష్నా కుమారి తెలిపారు

# కైట్స్ నందు వార్షికోత్సవం మరియు ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహణ



**అచ్చుతాపురం, డీసంబర్ 7, మేజర్‌న్యూస్:** కైట్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవం మరియు ఫ్రెషర్స్ డే వేడుకలు అచ్యుతాపురంలోని కైట్స్ వేదికగా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యలమంచిలి శాసన సభ్యులు సుందరపు విజయకుమార్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి బాగా చదువుకోవాలని, అచ్యుతాపురం వేగంగా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాబోయే ఏళ్లలో అచ్యుతాపురం మరింత అభివృద్ధి సాధిస్తుందని, ఆ అభివృద్ధిలో విద్యార్థులు తమ వంతుగా బాధ్యత వహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన కైట్స్ విద్యార్థులను అభినందించారు. మెరిట్ సాధించిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు రూ. 10,000 విలువైన చెక్కులను అందజేశారు. మరొక ముఖ్య అతిథిగా హాజరైన పరవాడ డి ఎస్ పి శ్రీ విష్ణు స్వరూప్ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, ఆన్‌లైన్ మోసాలు, సైబర్ క్రైమ్, హెల్మెట్ వినియోగం, మైనర్ డ్రైవింగ్ వంటి ముఖ్య అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరికైనా గంజాయి లేదా డ్రగ్స్ వాడకం తెలిసినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.కైట్స్ కాలేజ్ కరెస్పాండెంట్ రెడ్డి చిరంజీవి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు కాలేజ్ తరపున రూ. 10,000 చెక్కులు అందజేయడం జరుగుతుందని, దీనివల్ల కైట్స్ విద్యార్థులు నిరంతరం ప్రతిభ చూపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ రావు అచ్యుతాపురం సర్పంచ్ విమల నాయుడు మాజీ సర్పంచ్ రెడ్డి అప్పలనాయుడు కైట్స్ విద్యావిహార్ స్కూల్ కరెస్పాండెంట్ & డైరెక్టర్ రెడ్డి గణేష్, కళాశాల డైరెక్టర్లు విల్లూరి ప్రసాద్ అడిగర్ల శంకరరావు అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ కృష్ణవేణికి ఘన సత్కారం



దేవరాపల్లి, డిసెంబర్ 7, మేజర్ న్యూస్ : చిత్తూరు జిల్లా ఐరాల మండలం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ గా నూతనంగా నియమితులైన రైవాడ మాజీ సర్పంచ్ చల్లా కృష్ణవేణికి ఆదివారం ఘనంగా సత్కారం జరిగింది. ముందుగా కాణిపాకం వరసిద్ధి వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసుకున్నారు. అనంతరం కాణిపాకం వరసిద్ధి వినాయక బోర్డు మీటింగ్ హాజరైన చల్లా నానాజీ కృష్ణవేణిని రాయలసీమ శ్రీకృష్ణ యాదవ సంఘం నాయకులతోపాటు కాణిపాకం ఎమ్మెల్యే శ్రీ సూర్య ప్రకాష్, చైర్మన్ ముని నాయుడు ఘనంగా గజమాలతో, దుస్సాలువతో సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా శ్రీకృష్ణ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు చిట్టిబాబు యాదవ్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనంద యాదవ్, రాష్ట్ర సెక్రెటరీ అమజాల శ్రీనివాస్ యాదవ్, తిరుపతి అధ్యక్షులు కృష్ణ యాదవ్, చిత్తూరు అధ్యక్షులు డాక్టర్ దేవరాజ్ యాదవ్ బోర్డు డైరెక్టర్ కృష్ణవేణి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ జిల్లాల నుంచి యాదవ సంఘం నాయకులు పల్లా నూకరాజు, అనకాపల్లి పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు చల్లా నానాజీ, ఇతర యాదవ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

# గురువారం ఎర్రవరం గ్రామంలో కనకదుర్గ అమ్మవారి అగ్నిగుండం శులాలు మహెూత్సవం



**అచ్చుతాపురం, డీసంబర్ 7, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం ఎర్రవరం గ్రామంలో కనక దుర్గ దేవి అమ్మవారి అగ్నిగుండం మహెూత్సవం ఈ సంవత్సరంలో అద్భుతంగా, వైభవోపేతంగా జరగబోతోంది. తేదీ 11-12-2025 (గురువారం) నాడు భక్తుల సందోహంతో గ్రామం మొత్తం పండుగ వాతావరణం నెలకొననుంది. అమ్మవారి దివ్య అనుగ్రహంతో ప్రతి ఏడాది నిర్వహించే అగ్నిగుండం మహెూత్సవాన్ని ఈసారి ఎన్నడూ లేని విధంగా భారీ ఎత్తున శూలాల మహెూత్సవం రూపంలో ప్రత్యేకంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, భక్తులు, సేవా దళాలు, యువకుల సంఘాలు కలిసి మహెూత్సవం విజయవంతం కావడానికి పూనుకున్నారు. మహెూత్సవ ప్రత్యేకతలు: అగ్నిగుండం కార్యక్రమం శూలాల మహెూత్సవం – భారీ స్థాయిలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు సాంప్రదాయ పూజావిధులు సేవలు భక్తులందరూ పాల్గొని అమ్మవారి దివ్య కృపాశీర్వాదాలు పొందగలరు. జై కనక దుర్గమ్మ తల్లీ శ్రీ కనకదుర్గా దేవి పీఠం ఎర్రవరం భవానిలు కోరారు.

# తిమ్మరాజుపేటలో భూ యాజమాన్యంపై అవగాహన

మునగపాక డిసెంబర్ 8మేజర్ న్యూస్ మండలంలో తిమ్మరాజుపేట, నాగులపల్లి గ్రామంలో భూ యాజమాన్యం మీద రైతులకు. మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ జోస్నాకుమారి శనివారం అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఏవో జోత్స్నాకుమారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భూమికి భూసార పరీక్షలు నిర్వహించుకోవాలని,సేంద్రియఎరువులునే వాడాలని,అన్నారు, ఈ కార్యక్రమంలో తిమ్మరాజుపేట వార్డు మెంబర్ కాండ్రేగుల జగన్,మాజీ నీటి సంఘంగ అధ్యక్షులుభీమిశెట్టి గణేష్ నాయుడు, అగ్రికల్చర్ అసిస్టెన్స్ భాషిత,సింధుజ, లలిత, పద్మిని, సింధు, సరిత, సంతోషి, మాధవి, తులసి, పార్వతి, నవ్య శ్రీ, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

# అవినీతి లేని పాలనే జనసేన లక్ష్యం

**- గ్రామస్థాయి నుండి పార్లమెంటరీ స్థాయి వరకు కమిటీల నియామకం**

**- జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్**



**నరసన్నపేట, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ క్రియాశీలక కమిటీల ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. గ్రామస్థాయి నుండి పార్లమెంటరీ స్థాయి వరకు కమిటీల నియమాకానికి ప్రక్రియ ప్రారంభించింది. నియోజకవర్గంలోని వీర మహిళలకు, జనసైనికులకు క్రియాశీలక సభ్యత్వంలో పాల్గొనేందుకు అవకాశం కల్పించింది. ఈ సందర్భంగా నరసన్నపేట నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ నియోజకవర్గంలోని జనసైనికులకు పిలుపునిచ్చారు. గ్రామాలు మారాలంటే మనలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, మన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ చూపిస్తున్న మార్గం పారదర్శకత, నిజాయితీ, సేవ,ఇవే మన బలం. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో మీరు ప్రజల మధ్యకు వెళ్లి, గ్రామాల కోసం మీ సేవను అందించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎన్నికలలో పోటీ చేయడం అంటే పదవి కోసం కాదు,ప్రజల హక్కుల కోసం పోరాడే అవకాశం. అవినీతి లేని పాలన కోసం, గ్రామ అభివృద్ధి కోసం, మన జనసేన ఆలోచనలను ప్రతి ఇంటికీ చేరవేసేందుకు మీరు ముందుకు రావాలి. జనసేన పార్టీ తరఫున రాబోయే పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ధైర్యంగా ముందుకు రండి. గ్రామ స్థాయిలోనే నిజమైన నాయకత్వం మొదలవుతుందని, అంకితభావం ఉన్న మీలాంటి నాయకులు మాత్రమే గ్రామాన్ని, మండలాన్ని, నియోజకవర్గాన్ని మార్చగలరు. అదేవిధంగా, త్వరలో మనం అందరం కలుసుకుని పంచాయతీ నుంచి నియోజకవర్గ స్థాయి వరకు కమిటీల ఏర్పాటుపై విశదంగా చర్చిస్తాము. నిజాయితీగా పనిచేసిన జనసైనికుడుకి బాధ్యతలు కల్పించే దిశగా ముందుకు సాగుతామని,జనసేన సైనికులు ఉన్నంతవరకు ఎలాంటి అడ్డంకి మనల్ని ఆపలేవుఅని ప్రవీణ్ అన్నారు."సేవే ధర్మం – ప్రజల కోసం" అన్న భావంతో మనం ముందుకు సాగుదామని అందరి జన సైనికులకు పిలుపునిచ్చారు..

# జిల్లా స్థాయిలో యునివర్సియల్ విద్యార్థులు ప్రతిభ




**మెలియాపుట్టి, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** జిల్లా స్థాయిలో మెలియాపుట్టి మండలంలోని చాపర యునివర్సియల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్టు పాఠశాల కరస్పాండెంట్ కలమట చంద్రశేఖర్ తెలిపారు.ఆదివారం కలింగపట్నంలోని బుద్ధ పాఠశాలలో వేదం ఇంటర్నేషనల్ ఏఐ అకాడమీ వారు నిర్వహించిన స్పెల్లింగ్ బి పోటీ పరిక్ష ల్లో జిల్లాలో సుమారు 17 పాఠశాలల నుంచి సుమారు 720 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో తమ పాఠశాలకు చెందిన గ్రేడ్-7 లో రాయల హర్షవర్ధన్ కు ప్రథమ బహుమతి,గ్రేడ్-5 లో సలాన వాసుదేవ్ కు ద్వీతియ బహుమతి ,గ్రేడ్-6 లో మూగి మోక్షిత్ కు తృతీయ బహుమతి లభించిందని తెలిపారు.ఈ సందర్భంగా వారిని పాఠశాల కరస్పాండెంట్ కలమట చంద్రశేఖర్ తో పాటు సిబ్బంది అభినందించారు.

# సరికొత్త ఓటర్ల జాబితా తయారీకి చర్యలు

**- ఎన్నికల ముఖ్య అధికారి వివేక్ యాదవ్**



**అరకులోయ, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సరికొత్త ఓటర్ల జాబితాను తయారు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ముఖ్య అధికారి వివేక్ యాదవ్ వెల్లడించారు. అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ,పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన అనంతగిరి మండలంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించేందుకు ఆయన ప్రభుత్వ ఉన్నతాధికారులతో కలిసి విస్తృతంగా ఆదివారం పర్యటించారు.కొత్తూరు గ్రామపంచాయతీ, శివలింగపురం ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమోన్నత పాఠశాలలోని 280,281 నెంబర్లు గల పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ సరలిని ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ముఖ్య అధికారి వివేక్ యాదవ్ మాట్లాడుతూ 2026వ సంవత్సరం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్లలో భాగంగా 2002వ సంవత్సరం ఓటర్ల జాబితాతో 2025వ సంవత్సరం ఓటర్ల జాబితాను సరిపోల్చి పక్కాగా సరికొత్త ఓటర్ల జాబితాలను తయారు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నామన్నారు. తప్పుల తడక లేని ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియకు అనుసరించే మ్యాపింగ్ ను బూత్ లెవెల్ ఆఫీసర్స్ (బిఎల్వోలు) సకాలంలో సక్రమంగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. పోలింగ్ కేంద్రాలలో 2002 బి 2025వ సంవత్సరం ఓటర్ల జాబితా ఆధారంగా ఓటర్లను అనుసంధానించి మ్యాపింగ్ ప్రక్రియలను అల్లూరి సీతారామరాజు జిల్లాలో శత శాతం పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా బి ఎల్ వో లు ఇంటింటికి వెళ్లి ఓటర్లను ఏ విధంగా మ్యాపింగ్ చేస్తున్నారనే విషయాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. మ్యాపింగ్ చేసే విధానాన్ని 2002 సంవత్సరం ఓటర్ల జాబితాతో సరి పోలుస్తూ 2025వ సంవత్సరం ఓటర్ల జాబితాలో ఉండే ఓటర్లను మ్యాపింగ్ చేయడం కోసం బి ఎల్ వో లు క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు.ఏ ఒక్క ఓటరును మ్యాపింగ్ చేయకుండా ఏ ఒక్క పోలింగ్ కేంద్ర పరిధిలో ఉండకూడదని, ఓటర్లందరూ మ్యాపింగ్ ద్వారా పోలింగ్ కేంద్రానికి అనుసంధానం అవ్వాలన్నారు. ప్రోగెని మ్యాపింగ్ ద్వారా ఓటర్లను వారి బంధువులను మ్యాపింగ్ చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు పాటించాలన్నారు. 280 పోలింగ్ కేంద్రం బిఎల్ఓ 60 శాతానికి పైగా ఓటర్లను మ్యాపింగ్ చేసినందుకు ఆయనను రాష్ట్ర ఎన్నికల సంఘం ముఖ్య అధికారి ప్రత్యేకంగా అభినందించారు. బూత్ ఏజెంట్లు,ప్రజా ప్రతినిధులకు మ్యాపింగ్ ప్రక్రియలో ఏమైన సందేహాలు ఉన్నట్టయితే నియోజవర్గ స్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.బూత్ లెవెల్ ఏజెంట్లు, బూత్ లెవెల్ ఆఫీసర్లకు సహకరించాలని, 18సంవత్సరాలు నిండిన యువతీ,యువకుల పేర్లను కొత్తగా ఓటర్ల జాబితాలో నమోదు చేసే ప్రక్రియ నిరంతరంగా చేపట్టాలని, మరణించిన ఓటర్లను,శాశ్వత వలస ఓటర్లను ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా విధి విధానాలకు అనుగుణంగా ఓటర్ల జాబితాలో నుంచి తొలగించేందుకు అత్యంత శ్రద్ధ వహించాలని ఎన్నికల ముఖ్య అధికారి వివేక్ యాదవ్ ఆదేశించారు.అనంతరం రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారి అనంతగిరి మండల జెడ్పీటీసీ దీసరి.గంగరాజు,ఎంపీపీ శెట్టి. నీలవేణి,తెలుగుదేశం పార్టీ నాయకుడు గంగులుతో మాట్లాడారు.అంతకుముందు అల్లూరి జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ముఖ్య అధికారి వివేక్ యాదవ్ కు అల్లూరి జిల్లా ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్ గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి తిరుమణి శ్రీ పూజ,అల్లూరి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ పూల బొక్కే లను అందజేసి సాధారంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పాడేరు ఇంచార్జ్ ఆర్డివో,అరకు నియోజకవర్గ ఈఆర్వో ఎం.వి.ఎస్ లోకేశ్వరరావు,అనంతగిరి, అరకులోయ మండలాల తహశీల్దార్లు ఎం. వీరభద్రాచారి,కుమారస్వామి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్రావు, ఎన్నికల సూపర్వైజర్లు, రెవెన్యూ అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యుటిఎఫ్ నూతన కమిటీ..



**నరసన్నపేట, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా మెలియాపుట్టి మండలం చాపరలో జరిగిన శ్రీకాకుళం 41 వకౌన్సిల్ సమావేశాల్లో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా మూడవసారి ఎన్నికైన లండ బాబురావు, బమ్మిడి శ్రీరామమూర్తి. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు కే వైకుంఠరావు సహాధ్యక్షులు వై ఉమాశంకర్ బీ ధనలక్ష్మి కోశాధికారి గా పి సూర్య ప్రకాష్ కార్యదర్శులుగా బి రవికుమార్ హెచ్ అన్నాజి, జి సురేష్, కె రమేష్, జయరామ్, మాలి, ఎస్ జై రామ్, డి ప్రకాష్, బి శంకర్రావు, టివి టి భాస్కర్ రావు, స్వర్ణకుమారి శారద మరియు జి నారాయణరావు ఎం మురళీ ప్రకాష్ బాలక శంకరరావు తదితరులు ఎన్నికయ్యారు ఉపాధ్యాయులను ఇన్సర్వీస్ ఉపాధ్యాయులు ను టెట్ నుండి మినహాయించాలని విద్యా రంగంలో మార్పులను వందరోజుల కార్యక్రమంలో ఆదివారాలు సెలవు దినాలు లో పనిచెయ్యలనే నిర్ణయం మార్పు చేయాలని, ఉపాధ్యాయులకు చెల్లించవలసిన ఆర్థిక బకాయలు చెల్లించాలని కోరారు

# సేవా దృక్పథం కలిగి ఉండాలి

**- ఏపి టి.పి.సి చైర్మన్ వజ్జ బాబురావు**




**పలాస, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** సేవా దృక్పథం ప్రతి ఒక్కరిలో కలిగి ఉండాలని ఏపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు అన్నారు.పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి 31వ వార్డు ఇంచార్జి కొరికాన శంకరరావు అక్కడ ఉన్న పేదలకు ఆదివారం తన సొంత ఖర్చులతో దుప్పట్లు మరియు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలాస నియోజకవర్గ ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశాల మేరకు పేదలకు ఈ చలికాలంలో దుప్పట్లు పంచే బృహత్కర కార్యక్రమం చేపట్టడం జరిగింది అని అన్నారు. శంకర రావు కు పేద ప్రజలపై ఉన్న సేవాభావం,ఉదారతను తెలియజేస్తుందని అన్నారు.పేదలకు సుమారు 300 మందికి పైగా దుప్పట్లు పంచిపెట్టిన ఈ కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ వార్డు పరిధిలో ఉన్న జనసేన నాయకులు ప్రశాంత్, కిషోర్, అక్కడ యువత,పేద ప్రజలు పాల్గొన్నారు.

# వాడ్రాపల్లి నుండి తిరుపతికి పాదయాత్ర



**మునగపాక, డిసెంబరు 7, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి నుండి నుండివెంకటేశ్వర స్వామి మాల వేసుకుని వాడ్రాపల్లి నుండి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి కొండపై వరకు పాదయాత్రతో బయలుదేరిన స్వాములు పిల్లి సూర్యనారాయణ ఈ సంవత్సరంతో 11 సంవత్సరాలు పాదయాత్ర అలాగే మల్ల త్రినాధరావు ఈ సంవత్సరంతో ఆరు సంవత్సరాలు పాదయాత్ర అలాగే బుద్ధ సత్యనారాయణ ఈ సంవత్సరముతో నాలుగు సంవత్సరాలు అలాగే దాడి సన్యాసి నాయుడు ఈ సంవత్సరంతో మూడు సంవత్సరాలు ఈ నలుగురు అలాగే అనకాపల్లి జిల్లా నుండి తిరుపతి సుమారుగా 15 మంది స్వాములు పాదయాత్రగా బయలుదేరుతునారు వాడ్రాపల్లి నుండి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి కొండపై వరకు నడుచుకుంటూ వెళుతున్నారు ఈ యొక్క యాత్ర 26 నుండి 28 రోజులు సుమారుగా పడుతుంది ఈ యొక్క కార్యక్రమంలో కొయ్యలాడ దశావతారం,కాండ్రేగుల నూకరాజు, మల్ల వరహా నరసింగ రావు, పెథకం శెట్టి రామ్ జోగినాయుడు,మల్ల శేషు, మల్ల కనుమ నాయుడు, సూరిశెట్టి శివాజీ పథకం శెట్టి భాస్కరరావు, బుద్ధ శ్రీనివాసరావు, మల్ల బుజ్జి, సూరప్పారావు, కాండ్రేగుల శ్రీనివాసరావు,గ్రామ ప్రజలు భక్తులు, పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో పిఆర్‌టియు ఆధ్వర్యంలో నవోదయ మోడల్ పరీక్ష



**నర్సీపట్నం, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** నర్సీపట్నంలో పి ఆర్ టి యు ఆధ్వర్యంలో జరిగిన నవోదయ మోడల్ టెస్ట్ కు 340 మంది విద్యార్థులు వివిధ మండలాల నుండి హాజరై నమూనా పరీక్ష రాసినట్లు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు డి గోపీనాథ్ తెలిపారు ప్రతి సంవత్సరం పి ఆర్ టి యు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నాథ్ తెలిపారు నమోనా పరీక్ష నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో నెలకొన్న భయము ఆందోళన పోతుందని విద్యార్థులు ధైర్యంగా నవోదయ ఎగ్జామ్ రాయడానికి ఈ నమూనా పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని డీజీనాథ్ తెలిపారు ఈ నమూనా పరీక్షలో ఒకటి రెండు మూడు స్థానాలు వచ్చిన వారికి రేపు సాయంత్రం జడ్పీ హైస్కూల్ మెయిన్ నందు బహుమతి ప్రధాన కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు డిజి నాథ్ తెలిపారు.

# పేకాడుతున్న ఐదుగురు వ్యక్తులు అరెస్టు



**రావికమతం, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** మండలంలో గుడ్డిప శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసామని ఎస్సై ఎం రఘు వర్మ ఆదివారం తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు కట్టడి చేసేందుకు గుడ్డిప గ్రామంలో గాలింపు చర్యలు చేపడుతున్న నేపథ్యంలో ఆదివారం రాత్రి గుడ్డిప శివారు ప్రాంతంలో ఐదుగురు పేకాట రాయళ్లు పట్టుబడ్డారని చెప్పారు. వీరి వద్ద నుంచి మూడు ఫోన్లు, రెండు బైకులు 23 వేల 560 రూపాయలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

# సబ్సిడి పై మత్స్యకారులకు ఇంజన్లు



**నక్కపల్లి, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పథకం ద్వారాసబ్సిడి పై మత్స్యకారులకు ఇంజన్లు లను జిల్లామత్స్యశాఖ అధికారి విజయ, పాయకరావుపేటనియోజక వర్గ కన్వీనర్ కొప్పిసెట్టి వెంకటేష్ మత్స్యకారులకు అందజేసారు.నక్కపల్లి మండలం లోని సబ్సిడి పై మత్స్యకారులకు ఇంజన్లు రాజయ్యపేట గ్రామానికి చెందిన 10 మంది మత్స్యకారులకు 40 శాతం సబ్సిడి పై మత్స్యకారులకు మంజూరైన మోటార్ ఇంజిన్లను హెూం మంత్రి నక్కపల్లి క్యాంప్ కార్యాలయంలో నాయకులు మత్స్యకారులకు అందజేశారు. మత్స్యకారుల అభివృద్ధిని కోరుకునే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.పథకం ద్వారా లబ్ధి పొందిన మత్స్యకారులు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహానికి హెూం మంత్రి అనితమ్మ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి మండల అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, పి. ఎ .సి.ఎస్ అధ్యక్షులు వెలగ శ్రీను, గోసల తాతారావు, నానేపల్లి రాఘవ, మెరుగు నాగేశ్వరరావు, కురందాసు నూకరాజు , మండల మత్స్యశాఖ అధికారి శ్రుతి, సొసైటీ ప్రెసిడెంట్ పిక్కి కోదండరావు, ఎంపిటిసి పిక్కి సత్తియ్య, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, పిక్కి దేముడు (పూజారి), మైలపల్లి ప్రసాద్, పిక్కి లోవరాజు, పీక్కి కాశి, కారే లోవరాజు, చోడిపల్లి అప్పలరాజు తధితరులు తరులు పోల్గొన్నారు

# ఎస్సీ కాలనీలకు శుద్ధమైన త్రాగనీరు సరఫరాపై నిర్లక్ష్యమా



**రావికమతం, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** మండలంలో మేజర్ పంచాయతీ కొత్తకోట అంబేద్కర్ కాలనీ అరుంధతి కాలనీ లకు బురద నీరు పైపు ల ద్వారా సరఫరా చేయడంపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత రెండు నెలలుగా తమకు నలకలు బురదతో కూడిన త్రాగునీరు సరఫరా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము నిరసన చేపడితే ఒకరోజు రెండు రోజులు మంచినీటి ట్యాంకుల ద్వారా మీరు సరఫరా చేస్తున్నారని తెలిపారు. 4000 మంది జనాభా నివసించే రెండు కాలనీ లకు శుద్ధమైన త్రాగునీరు సరఫరా చేయడంపై నిర్లక్ష్యం తగదని కాలనీవాసులు నిరసన తెలుపుతున్నారు.

# అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా సంఘం ఆధ్వర్యంలో తోట నగేష్

## : వీసం రామకృష్ణకు సత్కారం



**పాయకరావుపేట, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** అఖిల భారత అయ్యప్ప చిన్మ్ముద్ర సేవా సంఘం ఆధ్వర్యంలో శబరిమల పంపా వద్ద తెలుగు భక్తులందరికీ ఉచిత అల్పాహారం,బిక్ష ఏర్పాటు చేస్తున్నారు.ఈ సందర్బంగా గురు స్వామి చంటి స్వామి ఆధ్వర్యంలో నడుపుతున్న ఈ సంఘం వారు తోట నగేష్,వీసం రామకృష్ణను ఘనంగా సత్కరించారు.

# సేవా తత్పరిత కలిగి ఉండాలి



**పలాస, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరిలో సేవా తత్పరిత కలిగి ఉండాలి అని పలాస నియోజకవర్గం వజ్రపు కొత్తూరు మండలం గోవిందపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కేశవరావు కోరారు. కళాశాల ఆధ్వర్యంలో ఏడు రోజులు పాటు నిర్వహించిన జాతీయ సేవ పథకం ఆదివారం నాటికి ముగిసింది.ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ కేశవరావు మాట్లాడుతూ జాతీయ సేవా పథకంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మొదటి రోజు నుండి మొక్కలు నాటడం,ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీలు, సదస్సులు నిర్వహించడం,ఇంటింటా సర్వే, స్వచ్ఛభారత్,పరిసరాల పరిశు భ్రత,గ్రామాలలో పిచ్చి మొక్కలు తొలగించడం,బ్లీచింగ్ చల్లడం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు.అలాగే మాదకద్రవ్యాలపై ర్యాలీ, అవగాహన సదస్సు,మెగా వైద్య శిబిరం, దేవాలయాల దర్శనం,సచివాలయం, అంగన్వాడి కేంద్రాలు శుభ్రం చేయడం,పిల్లలతో ఆటలు ఆడించడం వారికి బహుమతులు అందజేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనంద దాయకమని అన్నారు. ఎన్ ఎస్ ఎస్ వల్ల నాయకత్వ లక్షణాలు, సమాజ సేవ వంటివి ఇప్పటి నుండే తెలుస్తాయని అన్నారు.వాలంటీర్లు చరణ్,చాందిని,సుస్మిత,తులసి తదితరులు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల లో భాగస్వామ్యం కావడం తమకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.అనంతరం వాలంటీర్ లు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ముగింపు పలికారు.కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ ఎస్ రూప్ సుందర్,రమణ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వవిద్యార్థుల సహకారం నిరుపమానం



**-విశ్వవిద్యలయ వికాసానికి మీ సేవలు విలువైనవి**
**-ఇంజనీరింగ్ కళాశాల పూర్వవిద్యార్థుల సమావేశం**
**నిర్వహణ - ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్**

**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం అభివ ృద్ధికి పూర్వవిద్యార్థులు అందిస్తున్న సహకారి నిరుపమానమని ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ అన్నారు. ఆదివారం ఇంజనీరింగ్ కళాశాల వై.వి.ఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పూర్వవిద్యార్థుల సంఘం 11వ వార్షిక సర్వసభ్య సమావేశం-పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందరరేగా వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ వికాసానికి, మౌళిక వసతుల కల్పనకు పూర్వవిద్యార్థులు విలువైన సహకారాన్ని అందిస్తున్నారన్నారు. ఇంజనీరింగ్ కళాశాల పూర్వవిద్యార్థులు స్వయంగా హాస్టల్ భవన సదుపాయాన్ని కల్పించడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. భవిష్యత్తులో సైతం ఇదే విధమైన సహకారాన్ని విశ్వవిద్యాలయానికి అందించాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరు కావాల్సిన ఉన్నత విద్యమండలి చైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి అనివార్య కారణాల వలన హాజరు కాలేకపోయారు. తమ సందేశాన్ని పంపగా అసోసియేషన్ సీనియర్ సభ్యులు వి.ఆర్ రావు చదివి వినిపించారు.సంస్థ అద్యక్షులు ఐ.వి.ఎన్.ఎస్.కె విశ్వనాథ రావు మాట్లాడుతూ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంలో తమ సంఘం సంపూర? సహకారం అందిస్తామన్నారు. అధికారుల దార్శనికతతో సేవలను విస్త ృతం చేస్తామన్నారు. హాస్టల్ భవనం నిర్మాణం పూర్తిచేయడానికి పూర్వవిద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి నాటికి హాస్టల్ భవనం మూడవ అంతస్థు పూర్తిచేసి వర్సిటీకి బహూకరిస్తామన్నారు.సంస్థ కార్యదర్శి ఆచార్య జి.రాంబాబు మాట్లాడుతూ ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పూర్వవిద్యార్థుల సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ విద్యార్థులకు ప్రత్యక్షంగా సహకారం, తోడ్పాటు అందించే దిశగా క ృషి చేస్తామన్నారు.సంస్థ కోశాధికారి బి.భాస్కర రావు వార్షిక నివేదికను సభ్యులకు వివరించి ఆమోదం పొందారు. అదే విధంగా హాస్టల్ భవన నిర్మాణానికి పూర్వవిద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. హాస్టల్ మెదటి రెండు అంతస్థులను రూ 3.5 కోట్లతో నిర్మించామని, మూడవ అంతస్థును మరొక రూ 1.2 కోట్లతో నిర్మించి అందిస్తామన్నారు.కార్యక్రమంలో ప్రత్యేక అతిధి లాన్సమ్ ప్రాజెక్ట్స్ చైర్మన్, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పూర్వవిద్యార్థి కె.ఉమేష్, రెక్టార్ ఆచార్య పి.కింగ్, మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్.పద్మశ్రీ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా విద్యలో ప్రతిభ కనబరచిన ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు పురస్కారాలు, సర్టిఫికేట్‌లను అతిధుల చేతుల మీదుగా ప్రధానం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులను సత్కరించారు. కార్యక్రమంలో ఏయూ ఆలుమ్ని అసోసియేషన్ సభ్యులు, కళాశాల పూర్వవిద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# భీమిలి లో కోటి సంతకాలు కార్యక్రమం లో సిరమ్మ



**పద్మనాభం, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** ఈ రోజు భీమిలి నియోజకవర్గం, భీమిలి మండలం , సింగన బంద గ్రామ పంచాయతీ లో జరుగు కోటి సంతకాలు కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ తన తండ్రి గారి ఆదేశాలు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా జరుగుతున్న కోటి సంతకాల ప్రజా ఉద్యమం లో ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెడికల్ కాలేజీలకు వ్యతి రేకంగా ఈ కోటి సంతకాలు కార్యక్రమం చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజల ఆరోగ్యాన్ని పూర్తిగా కార్పొరేట్ హాస్పిటల్ వ్యక్తుల చేతికి అప్పగించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యాన్ని అందించడం లేదని, తద్వారా అందరూ కార్పొరేట్ హాస్పిటల్స్ ని ఆశ్రయించవలసిన పరిస్థితి నెలకొందని ఆమె పేర్కొన్నారు. కార్యకర్తలు అందరూ కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజలలోకి తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భీమిలి మండల పార్టీ అధ్యక్షులు గాడు శ్రీను , మాజీ సర్పంచ్ మద్దిల వెంకటరమణ , సీనియర్ నాయకులు కె పి సత్యన్నారాయణ, గ్రామ పంచాయతీ పార్టీ అధ్యక్షులు కాళ్ళ సన్యాసిరావు, మండల ఐ టి విభాగం అధ్యక్షులు మద్దిల శివ కుమార్, కాళ్ళ శ్రీనివాసరావు, కృష్ణంరాజుపేట పార్టీ అధ్యక్షులు టి వెంకటరెడ్డి, ముఖ్య నాయకులు కార్యకర్తలు ,చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు గోవిందుని అభయహస్తం

- **ఇండివిజువల్ ప్లాన్లతో కమర్షియల్ నిర్మాణాలు**
- **రాజకీయ నాయకుల నిర్మాణాలపై చర్యలు ఉండవా..?**
- **సామాన్యుడికో న్యాయం నాయకులకులకోక న్యాయమా..?**






**కంచరపాలెం,డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** మహావిశాఖ నగరంలో టౌన్ ప్లానింగ్ ఉద్యోగుల నిర్వాకం మరీ దారుణంగా తయారయింది ప్లానింగ్ వ్యవస్థ కుంటుపడిందా అన్నట్టు ఉంది వీరి నిర్వాకం ప్లానింగ్ వ్యవస్థలో ఉన్న ఉన్నత స్థాయిల అధికారు ప్లానింగ్ సెక్రటరీలు సంస్థలో విధులు నిర్వహిస్తున్నారో బిల్డింగులు నిర్మిస్తున్నారో తెలియని పరిస్థితి ఏర్పడింది బిల్డర్లకు సమానంగా నిర్మాణాలు ఒప్పుకుంటూ నిర్మాణాలకు సహకరిస్తూ నిర్మాణాలు పూర్తయ్యేంతవరకు చట్టాలని ఉల్లంఘిస్తూ విధులు నిర్వహిస్తున్న సంస్థకే అన్యాయం చేస్తూ జీవోలను ప్లానింగ్ నియమ నిబంధనలను అతిక్రమిస్తూ అక్రమ నిర్మాణదారులకు కొమ్ముకాస్తున్నారని అభియోగాలు ఉన్నాయి పట్టణ ప్రణాళిక విభాగంపై ఆరోపణలు జీవీఎంసీ,జోనల్ కార్యాలయం,5జ్ఞానాపురం, మల్లసూరి వీధి, కంచరపాలెం,57వ వార్డు, సచివాలయం సంఖ్య:266లో వ్యక్తిగత నివాసయోగ్య అనుమతులతో వాణిజ్య సముదాయాలుగా నిర్మాణాలను నిర్మిస్తున్నారు బిఆర్టిసి రోడ్డు వైండింగ్ నియమ నిబంధనలకు విరుద్ధంగా 25 అడుగుల రోడ్డును ఆక్రమిస్తూ ఈ కమర్షియల్ నిర్మాణాన్ని జరిపిస్తున్నారు నివాసయోగ్యమైన అనుమతులతో మరొక్క ఆసుపత్రిని నిర్మిస్తున్నారు ఈ నిర్మాణాలకు తూతూ మంత్రపు నోటీసులు ఇచ్చి నిర్మాణాలు జరిగేందుకు ప్లానింగ్ సెక్రటరీ,గోవింద్ పూర్తి సహాయ సహకారాలు అందించగా జోన్5 ప్లానింగ్ ఏ నీ వీ , టీ వీ వో, గో విం ద ు అడుగులకు మడుగులు ఒత్తుతున్నారు ఈ నిర్మాణాలు పూర్తయ్యేందుకు సాయిశక్తుల క ృషిశక్తుల క ృషి చేస్తున్నారు రాజకీయ నాయకులు నిర్మాణాలు..జోలికి వస్తే బాగోదని ఎవరు ఫిర్యాదులు ఇచ్చిన ఈ నిర్మాణాలకు ఏమీ జరగదని దీనికి పూర్తి భరోసా టౌన్ ప్లానింగ్ నుంచి ఉందని తెలియపరచడం విశేషం ప్రశ్నించిన వారిపై మీరేమీ చేయలేరని సమాధానం ఇస్తున్నాడు ఈ ప్లానింగ్ సెక్రటరీ మరి జీవీఎంసీ కమిషనర్ ఏం చేస్తున్నట్టు,ఇంత నిర్లక్ష్యంగా జీవీఎంసీ జోన్5 ప్లానింగ్ అధికారులు విధులు నిర్వహిస్తుంటే ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొడుతుంటే కమిషనర్,సిసిపి, డిసిపిలు,చూస్తూ ఊరుకుంటున్నారా..వీరి సహాయ సహకారాలు ఉన్నాయా అన్న సందేహం ప్రజల్లో రైకత్తుంది. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ జోన్5,266 గోవింద క్లస్టర్లో జరుగుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకొని సహకరించిన అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ కమిషనర్ను ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బిజెపి జిల్లా కిషాన్ మోర్చా కమిటీ ఏర్పాటుకు అభిప్రాయ సేకరణ



**ఆనందపురం, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** బిజెపి అనుబంధ విభాగం కిషాన్ మోర్చా జిల్లా కమిటీ ఏర్పాటుకు విశాఖపట్నం జిల్లా కిషాన్ మోర్చా నూతన అధ్యక్షుడు పి వి క ృషా?రావు అధ్యక్షతన మొదటి సమావేశాన్ని నిర్వహించారు. వేముల వలసలోని ఆనందపురం మండల బిజెపి కార్యాలయంలో కిషాన్ మోర్చా కార్యకర్తలతో చర్చించి అభిప్రాయ సేకరణ చేశారు. పలువురు కార్యకర్తలు మాట్లాడుతూ పార్టీకి పనిచేసే వారికి, పార్టీ నిబంధనలకు కట్టుబడి ఉండేవారికి, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ పథకాలను ప్రతి రైతుకి చేరేలా ప్రచారం చేసే కార్యకర్తలకు మాత్రమే జిల్లా కమిటీలో తీసుకోవాలని అధ్యక్షుడి కి సూచించారు. కార్యకర్తల అభిప్రాయ సేకరణ అనంతరం అధ్యక్షుడు క ృషా?రావు మాట్లాడుతూ రైతుల సంక్షేమం పట్ల కంకణ బద్ధులై, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ప్రతి రైతుకు చేరేలా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్,విశాఖపట్నం జిల్లా బిజెపి అధ్యక్షుల ఆదేశానుసారం పార్టీకి అనుబంధంగా సైనికుడిలా పనిచేసి రైతుల అభివ ృద్ధికి పాటుపడే వ్యక్తులను జిల్లా కమిటీలో నియమించనున్నట్టు పేర్కొన్నారు. విశాఖపట్నం జిల్లాలో వ్యవసాయ ఆధారిత మండలాలైన ఆనందపురం, పద్మనాభం, భీమిలి రూరల్ మండలాల కార్యకర్తలకు జిల్లా కమిటీలో తగిన ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. జిల్లాస్థాయి కిషాన్ మోర్చా పూర్తిస్థాయి కమిటీ ని వారం రోజులలో ప్రకటించనున్నట్టు అధ్యక్షులు క ృషా?రావు తెలిపారు. తనను విశాఖపట్నం జిల్లా బిజెపి అనుబంధ విభాగం కిషాన్ మోర్చా అధ్యక్షునిగా నియమించినందుకు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్, జిల్లా అధ్యక్షులు ఎం ఎన్ ఎస్ పరశు రామరాజు, జిల్లా కిషన్ మోర్చా మాజీ కమిటీ సభ్యులు, కార్యకర్తలకు పి వి క ృషారావు కృతజ్ఞతలు తెలిపారు.

## సీపీ ఆదేశాలతో జ్యోతిర్గమయ" స్పెషల్ డ్రైవ్






**(విశాఖ క్రైం :మేజర్ న్యూస్)**

విశాఖ పోలీస్ కమీషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో యాచకులకు ఆశ్రయం కల్పించే కార్యక్రమంలో భాగంగా, పోలీస్ కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ బి.భాస్కర్, ఎం. ప్రసాద్, ఎస్ ఐ, మరియు ఏ.ఆర్, సిబ్బంది సహాయంతో మేరీమాత చర్చ్,ఓల్డ్ పోస్ట్ ఆఫీస్, కాన్వెంట్ జంక్షన్, జ్ఞానపురం, రైల్వే స్టేషన్ మరియు ఆర్.టి.సి కాంప్లెక్స్ తదితర ప్రాంతాలలో భిక్షాటన చేస్తూ సంచరిస్తున్న 27 మంది యాచకులను సేకరించి, జి.వి.యం.సి. షెల్టర్ హెూం, టి.ఎస్.ఆర్ కాంప్లెక్స్, జి.వి.యం.సి. షెల్టర్ హెూం భీమ్ నగర్ నందు వారికి ఆశ్రయం కల్పించారు.దీనితో సీపీ ఆదేశాలతో వారి కుటుంబ సభ్యల వివరాలు సేకరించి వారిని వారి కుటుంబ సభ్యలతో షెల్టర్ హెూం నిర్వాహకుల మరియు సంబందిత పోలీస్ స్టేషన్ అధికారి సమక్షంలో రియూనియన్ చేయడం జరుగుతుంది.

# తీవ్ర సంక్షోభంలో విమానయాన రంగం..!

- దేశంలో తెలుగువాడి పరువు, ప్రపంచంలో దేశం పరువు మంట గలిపిన మంత్రి
- ఫ్లైట్స్ రద్దుతో లక్షలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు
- ఇంత జరుగుతున్నా కనిపించని కేంద్ర పౌరవిమానయాన మంత్రి
- లక్షలాది ప్రయాణికులకు, ప్రజలకు క్షమాపణలు చెప్పాల్సిందే

**-మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ డిమాండ్**

విశాఖ సిటీ : డిసెంబర్ 08 మేజర్ న్యూస్

తీవ్ర సంక్షోభంలో ఉన్న విమానయానరంగ సమస్య పరిష్కారంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు విఫలమయ్యారని వైయస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. విశాఖ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మీడియాతో మాట్లాడుతూ ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ల ( ఎఫ్ డి టీ ఎల్) అమలు చేయడం వల్ల తలెత్తిన ఇబ్బందులను గుర్తించి, పరిష్కరించ లేకపోయిన పౌరవిమానయానశాఖ వైఫల్యం వల్లే ఫ్లైట్స్ రద్దై లక్షలాది మంది ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు ప్రయాణికులు ఇబ్బంది పడుతుంటే మరోవైపు ... ఈ సమస్యను లోకేష్ వార్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నాడంటూ టీడీపీ అధికార ప్రతినిధులు జాతీయ మీడీయాలో చేసిన కామెంట్లతో దేశంలో తెలుగువాడి పరువు, ప్రపంచంలో దేశం పరువు మంట గలిసిందని ఆక్షేపించారు. ఇండిగో ఎయిర్ లైన్స్ సమస్య పరిష్కారంలో విఫలమవడంతోపాటు, ఇష్టమొచ్చినట్లు టిక్కెట్లు రేటు పెంచిన విమానయానసంస్ధలను అదుపుచేయడంలోనూ కేంద్రమంత్రి విఫలమయ్యారని తేల్చి చెప్పారు. తక్షణమే సమస్య పరిష్కారానికి కృషి చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఇంకా ఏమన్నారంటే..

## విఫలమైన కేంద్ర పౌరవిమానయానశాఖ...

విమానయాన చరిత్రలో ఇటువంటి ఘటన ఎప్పుడూ జరగలేదు. దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే ఇటువంటి పరిస్థితులు ఎప్పుడూ రాలేదు. దీనికి కారణం ప్రైవేటు ఎయిర్ లైన్స్ సంస్ధ ఒక ఎత్తైతే ... రెగ్యులేషన్స్ ఇంప్లిమెంట్ చేయడంతో పాటు రెగ్యులేషన్స్ అమలు చేయడం వల్ల తలెత్తిన పరిస్థితులు, ఇబ్బందులను అంచనా వేయడంలో విమానయానశాఖ వైఫల్యమే ఎక్కువగా కనిపిస్తోంది. టీడీపీ ఎంపీ ఈ శాఖకు కేంద్రమంత్రిగా వ్యవహరిస్తున్న నేపధ్యంలో.. ఆ పార్టీ అధికార ప్రతినిధులు, ప్రజాప్రతినిధుల వ్యాఖ్యలు చూసిన తర్వాత.. దేశంలో మన తెలుగువారి పరువు, ప్రపంచంలో మన దేశం పరువు రెండూ మంటగలిశాయి. వాస్తవానికి రామ్మోహన్ నాయుడు ఉత్తరాంధ్రా నుంచి కేంద్ర మంత్రిగా ఎంపికైనప్పుడు.. మన ప్రాంతానికి మంచి అవకాశం వచ్చిందని అందరం సంతోషించాం. కానీ గడిచిన 18 మాసాలుగా ఎప్పుడూ చూడని పరిస్థితులు చూస్తున్నాం. జూన్ 12న చరిత్రలో ఎన్నడూ చూడని విధంగా ఎయిర్ ఇండియా విమానం కూలిన ఘటనలో 232 మంది ప్రయాణికులు, విమానం కూలిన ప్రాంతంలో దాదాపు 30మంది వైద్య విద్యార్థులు చనిపోయారు. ప్రపంచ విమానప్రమాదాల్లో ఇది చాలా పెద్ద ఘటన. దీనిపై అప్పటికే కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మీద విమర్శలు వచ్చాయి. అటువంటి పెద్ద దుర్ఘటన జరిగినప్పుడు అక్కడకు కూడా వెళ్లి కేంద్రమంత్రి రీల్స్ చేసారన్న అపవాదు కూడా వచ్చింది. దేశవ్యాప్తంగా ఆయనపై జాతీయ మీడియా ఛానెల్స్ లో సైతం విమర్శలు వచ్చాయి. తాజాగా గడిచిన మూడు నాలుగు రోజులుగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే... దేశ ప్రజలకు, ఇబ్బందులు పడుతున్న విమానయానప్రయాణికులుకు క్షమాపణ చెప్పాల్సిన బాధ్యత విమానయానమంత్రిత్వశాఖ మీద ఉంది.

## జాతీయ స్థాయిలో పరువుతీసిన టీడీపీ అధికార ప్రతినిధులు...



ఇదంతా ఒక ఎత్తైతే మరోవైపు టీడీపీ అధికార ప్రతినిధులు విమానయానరంగంలో వచ్చిన సంక్షోభాన్ని మా నేత లోకేష్ పర్యవేక్షిస్తున్నారని జాతీయ మీడియాలో మాట్లాడుతున్నారు. అసలు లోకేష్ కి కేంద్ర పౌరవిమానయానసంస్ధకు ఏమి సంబంధం? దేశంలో ఉన్న 29 రాష్ట్రాల్లో ఒక రాష్ట్రకేబినెట్ లో ఆయన మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన దేశంలో ఉన్న పౌరవిమానయానశాఖను పర్యవేక్షిస్తున్నారని ఆ పార్టీ అధికార ప్రతినిధులు జాతీయ మీడియా చర్చల్లో సిగ్గులేకుండా చెబుతున్నారు. దేశంలో దాదాపు 6-7 లక్షల మంది ప్రయాణికులు తమ గమ్యస్ధానాలు చేరడానికి విమానాశ్రయాల్లో ఇబ్బంది పడుతున్నారు. కొన్ని చోట్ల అయితే... తండ్రిని కోల్పోయిన బిడ్డ... ఆఖరు చూపులకు వెళ్లడానికి కూడా అవకాశం లేని పరిస్థితుల్లో నిస్సహాయంగా మిగిలిపోయారు. పెళ్లి చేసుకుని కొత్త జంట రిసెప్షన్ కి వెళ్ళడానికి అవకాశం లేకపోవడంతో.. అతిధులందరూ వచ్చినా వీరు మాత్రం వెళ్లడానికి అవకాశం లేక విమానాశ్రయంలోనే ఉండిపోయారు. చివరకు వీడియా కాల్ ద్వారా ఎయిర్ పోర్ట్ నుంచే తమ రిసెప్షన్ కి వచ్చిన వాళ్లను పలకరించాల్సి వచ్చింది. వీసా ఇంటర్వ్యూ కోసం వచ్చిన వాళ్లూ ఎయిర్ పోర్టుల్లో నిలిచిపోయారు. ఫ్లైట్ డ్యూటీ నార్మ్స్ అనే రెగ్యులేషన్స్ తీసుకొచ్చినప్పుడు వాటి వల్ల వచ్చే ఇబ్బందులేంటి, వాటి వల్ల ప్రయాణికులకు ఏ రకమైన ఇబ్బందులు వస్తాయన్నది అంచనా వేయాల్సిన బాధ్యత కేంద్ర పౌరవిమానయానశాఖదే. కమర్షియల్ ఫ్లైట్ మార్కెట్ షేర్ లో 65 శాతం ఉన్న ఇండిగో సంస్ధ.. దాదాపు రోజుకూ 2వేల విమానసర్వీసులు ద్వారా 4-5 లక్షల మంది ప్రయాణికులను తమ గమ్యస్ధానాలకు చేర్చుతుంది. అటువంటిది నిన్న 1000 విమానసర్వీసులు, మొన్న 1000 సర్వీసులు, అంతకముందు రోజు 500 ఫ్లైట్లు రద్దయ్యాయి. ఎఫ్ డీ టీ ఎల్ రెగ్యులేషన్స్ పెట్టినప్పుడు.. పైలెట్ల విశ్రాంతి సమయాన్ని 36 నుంచి 48 గంటలు చేశారు. అంటే గతంలో 4 వేల మంది పైలట్లు ఉంటే...ఈ నిబంధనల ప్రకారం అదనంగా మరో 8 వందల మంది కావాలి. అదనంగా 8వందల మంది పైలట్లు ఉంటే.. రెగ్యులర్ ఆపరేషన్స్ జరుగుతాయి. వారు అందుబాటులో లేకపోతే... ఉన్నటువంటి ఫ్లైట్ ఆపరేషన్స్ నే 25 శాతం తగ్గించుకోవాలి. అంటే 2వేల ఫ్లైట్లు రోజుకు నిర్వహించుకంటే.. అందులో 500 సర్వీసులు రద్దు చేసుకోవాలి. అప్పుడే ఆపరేషన్స్ సక్రమంగా నిర్వహించుకోగలుగుతారు. పైలట్లు సంఖ్య తగినంతగా లేదని తెలిసినా.. ఇవ్వాల్సిన రూట్ పర్మిషన్స్ ముందే ఇచ్చేసి.. ఇవాళ మేం వార్ రూమ్ పెట్టి మానిటరింగ్ చేస్తున్నామని చెప్పడం వలన ఉపయోగం లేదు. దేశ వ్యాప్తంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఒక్క విశాఖలోనే 12 విమానసర్వీసులు రద్దయ్యాయి. ఇవాల విశాఖ నుంచి హైదరాబాద్ వెళ్లాలంటే... రూ.26 నుంచి రూ.30వేలకు టిక్కెట్లు అమ్మతుంటే.. విశాఖ నుంచి ఢిల్లీకి ఒకవైపు జర్నీకే రూ.50వేలు ఛార్జ్ చేస్తున్నారు. ఫ్లైట్ కాస్ట్ రెగ్యులేషన్ లేదు. కేంద్రమంత్రి ఏం చేస్తున్నారో అర్ధం కావడం లేదు.

## రీల్స్ చేయడం మినహా కేంద్రమంత్రి సాధించిందేమిటి?

ఢిల్లీ నుంచి శ్రీకాకుళం వెళ్లేటప్పుడు.. మా ప్రభుత్వం నిర్మించిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లి, నెత్తిన ఓ హెల్మెట్ పెట్టుకుని నాలుగు రీల్స్ చేసుకుని వెళ్లడం మినహా.. ఇంతకుమించి పౌరవిమానయానశాఖ మంత్రి సాధించిందేమీ లేదు. జూన్ లో విమాన ప్రమాదం, ఇప్పుడు లక్షలాది ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నా... పట్టింపులేదు. ఎప్పటి నుంచో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్మాణం జరుగుతున్న విజయవాడ విమానాశ్రయాన్ని మాత్రం ఒక్కసారి కూడా పరిశీలించరు, తనిఖీ కూడా చేయరు. ఆ ఎయిర్ పోర్టు పనులు నత్తనడకన నడుస్తున్నాయి. అవి పూర్తిచేయడం లేదు. రాజధాని అమరావతి.. దానికి సంబంధించిన విజయవాడ ఎయిర్ పోర్టు పనుల మీద పరిశీలన ఉండదు. బోగాపురం ఎయిర్ పోర్టు కర్త, కర్మ, క్రియ వైయస్.జగనే, దాదాపు 2700 ఎకరాల భూమి సేకరించాం. 4-5 గ్రామాలకు పునారావసంలో భాగంగా రూ.500 కోట్లతో నిర్మాణాలు చేపట్టాం, పరిహారం కూడా ఇచ్చాం. జీఎమ్మార్ సంస్థకు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కావాల్సిన అన్ని అనుమతులు తెచ్చిపెట్టాం. ఎయిర్ పోర్ట్ కు అవసరమైన భూమిని అప్పగించాం. డిసెంబరు 3,2023లో శంకుస్థాపన చేసేటప్పటికే అన్ని అనుమతులు తెచ్చాం. రెండున్న, మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని చెప్పాం. 2024 జూన్ 4 న మా ప్రభుత్వం దిగిపోయేనాటికి 35 శాతం పనులు పూర్తి చేశాం. అది కొనసాగుతుంది. మీరు చూసినా, చూడకపోయినా పనులు ఆగవు. అది మా కమిట్మెంట్. కేంద్ర మంత్రిగా ఉన్న వ్యక్తికి దాదాపు ముఖ్యమంత్రితో సమానమైన ప్రోటోకాల్ ఉంటుంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న చాలా కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి,ఆయన కుమారుడు లోకేష్ మాత్రమే ఉంటారు. కేంద్రమంత్రి కింద కూర్చొంటాడు. అంటే ఈయనే కావాలని కూర్చుంటున్నాడా? లేదంటే మీ విలువ ఇదేనని ఆయన్ను కూర్చొబెడుతున్నారా? అర్ధం కావడం లేదు? చంద్రబాబును, లోకేష్ ని జాకీలు పెట్టి లేపే కార్యక్రమం చేస్తున్నారు. అదేమీ టీవీ5 సాంబశివరావు షో కాదు కదా? దేశంలోని ప్రముఖ నేషనల్ మీడియా ఛానెల్స్ లో మీరు లోకేష్ ని జాకీలెత్తి లేపే కార్యక్రమం చేస్తే.. దేశవ్యాప్తంగా ఏ రకంగా గౌరవిస్తున్నారో చూస్తే అర్ధం అవుతుంది. ఎక్స్, ఫేస్ బుక్, ట్విట్టర్ లో మన బాగోతం బయటపడుతుంది.

## విమానయాన సంస్థల నియంత్రణలో వైఫల్యం...

ఎఫ్ డీ టీ ఎల్ నిబంధన చాలా ముఖ్యమైనది. కోర్టు ఆదేశాలను ఆధారంగా చేసుకుని ఈ నిబంధన తీసుకొచ్చారు. శీతాకాలంలో మంచు ఎక్కువగా ఉండడం వల్ల ఉత్తరాదిలోనూ ఇతర ప్రాంతాల్లోనూ విమానాలు ఆలస్యం కావడం సహజం. ఈ నిబంధనలు తీసుకొచ్చినప్పుడు సిబ్బందిని పెంచుకోవడమూ, రూట్స్ తగ్గించుకోవడమూ చేయాలి. అలా కాకుండా కేంద్ర మంత్రి ఈ నిబంధనను ఉపసంహరించుకుంటున్నామని చెప్పారు. దేశంలో లక్షలాది మంది ప్రయాణం చేస్తున్న వారి భద్రతను ఫణంగా పెట్టి మీరిచ్చిన నిబంధనలనే పక్కనబెడతారా? 2010లో దుబాయ్ నుంచి మంగుళూరు వచ్చిన ఫ్లైట్ కూలిన ఘటనలో 150 మంది చనిపోయారు. దానికి కేవలం ఫైలెట్ కు తగిన విశ్రాంతి లేకపోవడమే కారణం. ఆయనకు తగిన విశ్రాంతి లేకపోవడం వల్లే ఆ దుర్ఘటన జరిగింది. అలాంటిది మీరిచ్చిన ఆదేశాలను మీరే వెనక్కి తీసుకుంటారా? ఇండిగోతో మీకున్న లాలాచీ ఏమిటి? ఇవన్నీ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో కొన్ని వ్యవస్థలు ఉండడం వల్ల వస్తున్న ఇబ్బందులు. దేశంలో అన్ని విమానయానసంస్ధలు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్నప్పుడు... ప్రభుత్వ ఆధీనంలో ఒక్కటీ లేదు. పౌరవిమానయానశాఖ, డీజీసీఏ తప్ప ఎయిర్ లైన్స్ ఏవీ ప్రభుత్వ ఆధీనంలో లేవు. దాని వలన నియంత్రణ లేకుండా పోయింది. చెన్నై నుంచి ఢిల్లీ వెళ్లాలంటే రూ.70వేలు, బెంగులూరు నుంచి ముంబాయికి రూ.40వేలు, హైదరాబాద్ నుంచి ఢిల్లీ ర.60వేలు టిక్కెట్ ధరలు ఉంటే.. నియంత్రణ ఎక్కడ ఉన్నట్టు? పౌరవిమానయాన మంత్రిత్వశాఖ ఏం చేస్తున్నట్టు? ప్రయాణికుల పరిస్థితి ఏంటి? విమానయానం పేదవాడికి చేరువ చేయాలన్న ఆలోచన ప్రభుత్వాలకి ఉండాలే తప్ప... ఈ రకమైన పరిస్థితులు తీసుకొచ్చి ఒక సంస్థకు కొమ్ముకాస్తే దేశంలో ఇలాంటి పరిస్థితులే ఏర్పడతాయి. ఎయిర్ పోర్టులో తన కుమార్తెకు ఒక సానిటరీ న్యాప్ కిన్ కూడా ఇప్పించుకోలేని స్థితిలో ఓ తండ్రి ఉన్నాడంటే.. పరిస్థితి అర్ధం చేసుకోవచ్చు. ఈ బాధలు ఎవరికి చెప్పుకోవాలి? దయచేసి ఇప్పటికైనా కేంద్రమంత్రి రీల్స్ చేయడం ఆపి, ఎవరో చేసిన పనులను తమ ఖాతాలోవేసుకునే క్రెడిట్ చోరీ ఆపి,చంద్రబాబును, ఆయన కుమారుడిని జాకీలెత్తి లేపే కార్యక్రమానికి స్వస్తి పలికి, దేశ ప్రజల ప్రయోజనాల మీద శ్రద్ధ పెట్టాలని కోరుతున్నాను.